వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మనసేత్రం
Follow
పేజీలు 8
బుధవారం, 12 జూన్, 2024
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

# ఆహారాన్ని కల్తీ చేస్తే కఠినచర్యలు

**హొటల్ యజమానులు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి: మంత్రి దామోదర**

**హైదరాబాద్:** ఆహారాన్ని కల్తీ చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. ఇటీవల ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడుల్లో అనేక హొటళ్లలో నాసిరకం, కల్తీ, చెడిపోయిన ఆహారం బయటపడటంతో దానిపై మంత్రి ఆరా తీశారు. మంగళవారం సచివాలయంలో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, హైదరాబాద్ బిర్యానీకి అంతర్జాతీయ గుర్తింపు ఉందని, దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి వ్యాపారవేత్త ఆహారం - 2వ పేజీలో

# కేసీఆర్‌కు కమిషన్ నోటీసు

- యాదాద్రి, భద్రాద్రి థర్మల్ కేంద్రాల నిర్మాణం, ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందంపై 15లోపు సమాధానాలు పంపాలని నిర్దేశం
- భద్రాద్రిలో సబ్‌క్రిటికల్ టెక్నాలజీతో ఏటా రూ.300 కోట్ల నష్టం
- ఛత్తీస్‌గఢ్‌లో ప్లాంటు నిర్మాణం పూర్తికాకుండానే ఆ రాష్ట్రంతో విద్యుత్ కొనుగోలు ఒప్పందం
- మీడియా సమావేశంలో వెల్లడించిన ఛైర్మన్ జస్టిస్ నరసింహారెడ్డి



**హైదరాబాద్:** యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం, ఛత్తీస్‌గఢ్ నుంచి కరెంటు కొనుగోలు ఒప్పందం అంశాల్లో తీసుకున్న నిర్ణయాలపై మాజీ సీఎం కేసీఆర్‌కు జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి కమిషన్ నోటీసు జారీచేసింది. ఈ నెల 15లోగా రాతపూర్వకంగా సమాధానాలు పంపాలని నిర్దేశించింది. ఈ విషయాన్ని కమిషన్ ఛైర్మన్ జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి స్వయంగా వెల్లడించారు. సమాధానం ఇచ్చేందుకు జులై నెలాఖరుదాకా సమయం ఇవ్వాలని కేసీఆర్ కోరినట్లు తెలిపారు. కమిషన్ కార్యాలయంలో మంగళవారం జస్టిస్ నరసింహారెడ్డి మీడియాతో మాట్లాడారు. విచారణలో ఇప్పటివరకు గుర్తించిన అంశాలను వివరించారు. "యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం టెండరు పద్ధతిలో కాకుండా నామినేషన్ విధానంలో చేపట్టడం సహా విద్యుత్తు కొనుగోలు ఒప్పందాల వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడినట్టు ప్రాథమికంగా గుర్తించాం. ఆయా అంశాల్లో సమగ్ర సమాచారం కోసం ఇప్పటవరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తోపాటు 25 మంది అధికారులు, ప్రజాప్రతినిధులకు లేఖలు రాశాం. ఇంధన శాఖలో గత భారాస ప్రభుత్వంలో పనిచేసిన ముఖ్య కార్యదర్శులు సురేష్ చందా, అర్వింద్ కుమార్, ఎస్.కె.జోషి, అజయ్ మిశ్రలతో పాటు ట్రాన్స్‌కో-జెన్‌కో మాజీ సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావును విచారించి వివిధ అంశాలపై వివరాలు సేకరించాం. ప్రొఫెసర్ కోదండరాం, విద్యుత్ ఉద్యోగి రఘు, ఈ రంగ నిపుణులు వేణుగోపాల్ కూడా కొంత సమాచారం అందించారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలనే అమలు చేశాం తప్ప జెన్‌కోగానీ, ఇతర విద్యుత్ సంస్థలుగానీ స్వతంత్రంగా నిర్ణయం తీసుకోలేదని అధికారులు తెలిపారు. తాను కొద్దికాలం మాత్రమే పనిచేశానని.. ఈ మూడింటి విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని సురేష్ చందా వివరణ ఇచ్చారు. ఎస్.కె.జోషి, అర్వింద్‌కుమార్‌లు మంగళవారం విచారణకు హాజరై కొంత సమాచారం ఇచ్చారు.

### తొలుత ఒక జీవో.. తర్వాత మరొకటి

రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉందన్న కారణంగా రెండు వేల మెగావాట్లను దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ సంస్థల వద్ద కొనుగోలు చేసేందుకు తొలుత ఒక జీవో ఇచ్చారని, రెండు నెలల అనంతరం దేశంలో ఎక్కడి నుంచైనా కరెంటు కొనుగోలు చేయవచ్చంటూ ఆ జీవోను మార్చి మరొకటి ఇచ్చారని ఎస్.కె.జోషి కమిషన్‌కు వివరించారు.

### 'అత్యవసరం'లో అనుమానాలు

టెండరు ప్రక్రియ లేకుండా ఒప్పందం ఎందుకు చేసుకున్నారని.. ఆ సమయంలో విధుల్లో ఉన్న అధికారులను ప్రశ్నించాం. కరెంటు కొరత వల్ల అత్యవసరంగా కొనుగోలు చేయాల్సి వచ్చినందున నేరుగా ఒప్పందం చేసుకున్నట్లు వారు చెప్పారు. అప్పటి ప్రభుత్వ నిర్ణయం మేరకు అలా చేసినట్టు చెప్పారు. ఆ దిశగా దస్త్రాలు పరిశీలించగా.. మరో ఆసక్తికర అంశం వెల్లడైంది. ఒప్పందం చేసుకునే సమయంలో ఛత్తీస్‌గఢ్‌లో విద్యుత్ కేంద్రం నిర్మాణ దశలో ఉందని తేలింది. చివరికి మూడేళ్ల తర్వాత 2017లో కరెంటు సరఫరా మొదలుపెట్టిన ఆ రాష్ట్రం నాలుగు సంవత్సరాలపాటు కొనసాగించి.. ఆ తర్వాత ఆపేసినట్టు గుర్తించాం. ఈ మొత్తం వ్యవహారంలో ఎంత నష్టం వాటిల్లింది? నిర్ణయం ఎక్కడ జరిగిందనేది తెలుసుకోవాల్సి ఉంది.

### భద్రాద్రి నిర్మాణంపైనా సందేహాలు

భద్రాద్రి విద్యుత్ కేంద్రం నిర్మాణం విషయంలోనూ అనేక అనుమానాలున్నాయి. దాన్ని సబ్‌క్రిటికల్ టెక్నాలజీతో నిర్మించాలని అప్పటి భారాస ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో బొగ్గు అదనపు కొనుగోలు రూపంలో ఏటా రూ.250 కోట్ల నుంచి రూ.300 కోట్ల నష్టం రావడమే కాకుండా వాతావరణ కాలుష్యం పెరుగుతుంది. దేశవ్యాప్తంగా అన్నిచోట్లా సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం జరుగుతుండగా, భద్రాద్రిని మాత్రం సబ్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మించారు. సత్వరమే నిర్మాణం చేపట్టాలనే ఉద్దేశంతో ఆ సాంకేతికత వైపు వెళ్లినట్లు అప్పటి అధికారులు చెప్పారు. కానీ భద్రాద్రి ప్రారంభానికి ముందే కొత్తగూడెంలో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో ఒక యూనిట్ నిర్మాణం జరిగినా.. ఆ విషయాన్ని ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదన్నది ప్రశ్న. మరోవైపు యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని టెండరు ప్రక్రియతో కాకుండా నామినేషన్ పద్ధతిలో ఇచ్చారు. దీనిపై భెల్ మాజీ, ప్రస్తుత సీఎండీల నుంచి వివరణ అడిగాం. ఇప్పటివరకు యాదాద్రిలో విద్యుదుత్పత్తి ప్రారంభం కాలేదు. త్వరలో ప్రారంభిస్తామంటున్నారు. ఇటీవల నేను వెళ్లి పరిశీలిస్తే యాదాద్రి ప్లాంటుకు బొగ్గు తరలించడానికి అవసరమైన రైల్వే లైన్ నిర్మాణం కూడా పూర్తికాలేదని తేలింది" అని జస్టిస్ నరసింహారెడ్డి వివరించారు.

### ముందే హెచ్చరిస్తూ అర్వింద్‌కుమార్ లేఖ..

'ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందం వల్ల రాష్ట్రంపై భారీగా ఆర్థికభారం పడే అవకాశాలున్నాయని అప్పట్లో రాష్ట్ర ఇంధనశాఖ కార్యదర్శిగా ఉన్న అర్వింద్‌కుమార్ 2016 నవంబరులో తెలంగాణ ఈఆర్‌సీకి లేఖ రాశారు. బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలు చేస్తే డబ్బు ఆదా అవుతుందని ఆ లేఖలో పేర్కొన్నారు. ఆ తర్వాత తాను బదిలీ అయ్యానని, ఏం జరిగిందో తెలియదని తెలిపారు.



# రామోజీరావు వ్యక్తి కాదు.. వ్యవస్థ

**నివాళి అర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి**

**కుటుంబ సభ్యులకు పరామర్శ**

**హైదరాబాద్:** రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్ దివంగత రామోజీరావు ఒక వ్యక్తి మాత్రమే కాదని.. వ్యవస్థ అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కొనియాడారు. ఆయన మరణం ప్రజలకు తీరని నష్టమని పేర్కొన్నారు. ప్రజాసమస్యలపై పోరాడే విషయంలో రామోజీరావు.. తాను స్థాపించిన 'ఈనాడు', ఈటీవీ మాధ్యమాల ద్వారా ప్రతిపక్ష పాత్ర పోషించారని అన్నారు. సీఎం మంగళవారం ఫిల్మ్‌సిటీలోని రామోజీరావు నివాసానికి వెళ్లారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. రామోజీరావు తనయుడు, 'ఈనాడు' మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్ కిరణ్, మార్గదర్శి మేనేజింగ్ డైరెక్టర్ శైలజా కిరణ్, రామోజీ ఫిల్మ్‌సిటీ మేనేజింగ్ డైరెక్టర్ విజయేశ్వరిలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామోజీ మనవరాళ్లు సహరి, బృహతి, దివిజ, మనవడు సుజయ్, సహరి భర్త రేచస్‌లను పలకరించారు. రామోజీరావుతో తనకు ఉన్న అనుబంధాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. సీఎంతో పాటు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భువనగిరి ఎంపీ చామల కిరణకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి.. రామోజీకి నివాళి అర్పించారు. సీఎం మాట్లాడుతూ.. 'రామోజీరావు చూపిన మార్గంలో ఆయన ఆలోచన విధానాలకు అనుగుణంగా మా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుంది. ప్రజల పక్షాన నిలబడుతుంది. రామోజీ లాంటి మరో వ్యక్తి రారు. ఆయనకు ప్రత్యామ్నాయం లేదు. ఆయన చూపిన మార్గంలో వారి సంస్థలు.. ప్రజల తరఫున నిలబడతాయని ఆకాంక్షిస్తున్నా. వారి కుటుంబానికి, సంస్థలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటా' అని సీఎం భరోసా ఇచ్చారు. రామోజీరావుకు నివాళి అర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. చిత్రంలో బృహతి, రేచస్ ఎల్ల, సహరి,మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్, ఈనాడు ఎండీ కిరణ్, దివిజ, సుజయ్, రామోజీ ఫిల్మ్‌సిటీ ఎండీ విజయేశ్వరి అందరికీ ఆదర్శప్రాయులు.. ఇంద్రసేనారెడ్డి రామోజీరావు మృతి తెలుగు సమాజానికి తీరని లోటని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. తెలుగు ప్రజలు అభిమానించే రామోజీరావు అందరికీ ఆదర్శప్రాయులని అన్నారు. మంగళవారం ఆయన రామోజీ నివాసానికి వెళ్లి.. నివాళి అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. రామోజీతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

### ఎందరికో స్ఫూర్తి: ఎమ్మెల్యే జి.వివేక్

రామోజీరావు ఎందరికో స్ఫూర్తిగా నిలిచారని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కొనియాడారు. రామోజీరావు కుటుంబసభ్యులను పరామర్శించారు. మీడియాకు విశ్వసనీయత తీసుకురావడంలో రామోజీ కీలకపాత్ర పోషించారన్నారు. సంక్లిష్ట సమయాల్లో ప్రజల పక్షాన తన గళాన్ని బలంగా వినిపించారన్నారు. రామోజీరావు కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్. చిత్రంలో శైలజా కిరణ్, కిరణ్, విజయేశ్వరి

### అత్యున్నత స్థాయి జర్నలిజంలో ఓ శకం ముగిసింది.. కేఆర్ వేణుగోపాల్

రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్ రామోజీరావు కన్నుమూయడంతో అత్యున్నత స్థాయి ప్రాంతీయ జర్నలిజంలో ఒక శకం ముగిసినట్లయిందని ప్రధాన మంత్రి మాజీ కార్యదర్శి, విశ్రాంత ఐఏఎస్ అధికారి కేఆర్ వేణుగోపాల్ పేర్కొన్నారు. రామోజీ జర్నలిజం ద్వారా జాతీయ ప్రాధాన్యమున్న ఎన్నో అంశాలను ప్రభావితం చేయగలిగారని తెలిపారు. 1982లో 'ఈనాడు' ద్వారా ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒంటిచేత్తో విప్లవాత్మక మార్పునకు నాంది పలికారని వివరించారు. ఫలితంగానే ఎన్నో ఏళ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ను.. పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే ఎన్టీఆర్ ఓడించగలిగారన్నారు. అధికారంలోకి రాగానే ఎన్టీఆర్ తెచ్చిన సంస్కరణలు, జాతీయ స్థాయిలో తెదేపా చూపిన ప్రభావం వెనక ప్రత్యక్షంగా, పరోక్షంగా ఒక దినపత్రికగా 'ఈనాడు' పాత్ర ఉందని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. కుటుంబానికి, 'ఈనాడు' పరివారానికి కేఆర్ వేణుగోపాల్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సెలవులకు టాటా.. ఇక బడిబాట!

**నేడు పాఠశాలల పునఃప్రారంభం**

**విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికేలా ఏర్పాట్లు**

**తొలిరోజే పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందజేత**



**హైదరాబాద్:** రాష్ట్రంలో వేసవి సెలవుల అనంతరం ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు బుధవారం తెరచుకోనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 60 లక్షల మంది విద్యార్థులు 48 రోజుల అనంతరం బడిబాట పట్టనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో అవసరమైన మరమ్మతు పనులను దాదాపు పూర్తిచేశారు. తరగతి గదులను అలంకరించి, ప్రవేశ ద్వారాలకు మామిడి తోరణాలు కట్టి పండగ వాతావరణంలో విద్యార్థులకు స్వాగతం పలికేందుకు సన్నాహాలు చేస్తున్నారు. తొలిరోజే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంల పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. వాటిని మంత్రులు, ఎమ్మెల్యేల ద్వారా అందించనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం కొన్ని ప్రభుత్వ పాఠశాలలను సందర్శిస్తారని తొలుత సమాచారం అందినప్పటికీ..అనివార్య కారణాల వల్ల వాయిదాపడిందని విద్యాశాఖ వర్గాల సమాచారం. ఈ నెల 6వ తేదీన ప్రారంభమైన 'బడిబాట' కార్యక్రమం 19వ తేదీ వరకు కొనసాగనున్న నేపథ్యంలో త్వరలోనే ముఖ్యమంత్రి ఆ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో ముచ్చటిస్తారని ఆ వర్గాలు తెలిపాయి.

### స్వచ్ఛ కార్మికులను నియమిస్తేనే...

పాఠశాల విద్యాశాఖ పరిధిలోని బడుల్లో శౌచాలయాలను శుభ్రం చేయడానికి, ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛ కార్మికుల(శానిటరీ వర్కర్ల)ను నియమిస్తామని కొద్ది నెలల క్రితమే సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. దీనిపై ఇప్పటివరకు అధికారిక ఉత్తర్వులు వెలువడలేదు. మరోవైపు ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కనీసం ఒక ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో పేర్కొంది. దానిపై కసరత్తు చేసిన అధికారులు కొత్తగా 203 చోట్ల బడులు అవసరమని విద్యాశాఖకు ప్రతిపాదించారు. వాటిని ప్రారంభించేందుకు ఇప్పటివరకు ఆదేశాలు రాలేదు. అయితే త్వరలోనే సీఎం హామీ అమలవుతుందని, సంబంధిత ఉత్తర్వులు వెలువడుతాయని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి.

# బ్యారేజీల్లో ఎక్కడో లెక్కలు తప్పినట్లు కనిపిస్తోంది

**ఎవరి ప్రమేయమైనా ఉందా.. అనే కోణంలోనూ విచారణ**

**సీల్డ్ కవర్‌లో అఫిడవిట్లు సమర్పించాలని ఆదేశించాం**

**తప్పుడు సమాచారమిస్తే చట్టపరమైన చర్యలు**

**కాళేశ్వరం విచారణ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్**



**హైదరాబాద్:** బ్యారేజీల నిర్మాణాల విషయంలో ఎక్కడో లెక్కలు తప్పినట్లు కనిపిస్తోందని కాళేశ్వరంపై న్యాయ విచారణ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ వ్యాఖ్యానించారు. లోపం ఎక్కడుంది... ఏం జరిగిందన్న విషయం తెలుసుకునేందుకు విచారణ చేస్తున్నామన్నారు. ఇందులో ఎవరి ప్రమేయమైనా ఉందా అని తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ బీఆర్కే భవన్‌లోని కమిషన్ కార్యాలయంలో మీడియాతో ఆయన ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. "మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల బాధ్యతలను పర్యవేక్షించిన ఇంజినీర్ల విచారణ కొనసాగుతోంది. ఇప్పటికే మూడింటి సమాచారాన్ని తెలుసుకున్నాం. విచారణకు హాజరవుతున్న వారంతా ఈ నెల 25లోపు అఫిడవిట్లు సమర్పించాలని ఆదేశించాం. బ్యారేజీల్లో చోటుచేసుకున్న సంఘటనలు, తెలిసిన అంశాలను అఫిడవిట్ రూపంలో ఇవ్వాలని ఇప్పటికే చెప్పాం. ఎవరైనా తప్పుడు అఫిడవిట్ సమర్పించినట్లు తేలితే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. సోమ, మంగళవారాల్లో ఇంజినీర్ల విచారణ జరిగింది. ఇక నిర్మాణ సంస్థల ప్రతినిధులను పిలుస్తాం" అని వివరించారు.

# రేపు కేంద్రమంత్రులుగా కిషన్‌రెడ్డి, సంజయ్ బాధ్యతలు

**చంద్రబాబు ప్రమాణ స్వీకారం తర్వాతే ఏపీ కేంద్రమంత్రులు**



**న్యూఢిల్లీ:** తెలుగు రాష్ట్రాలకు చెందిన కేంద్రమంత్రుల బాధ్యతల స్వీకారానికి ముహూర్తాలు ఖరారయ్యాయి. ఈనెల 13న ఉదయం 11 గంటలకు జి.కిషన్‌రెడ్డి కేంద్ర బొగ్గు, గనుల శాఖమంత్రి గా శాస్త్రి భవన్‌లోని ఆ శాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించనున్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ నార్త్ బ్లాక్‌లోని - 2వ పేజీలో

# ఆహారాన్ని కల్తీ చేస్తే కఠినచర్యలు



మొదటి పేజీ తరువాయి

విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫుడ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచుతున్నామని, హోటల్ యాజమానులు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ప్రతి 6 నెలలకు వర్క్‌షాపు నిర్వహణ, అవగాహన సద స్సు నిర్వహిస్తామని, ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. హోటల్స్ యజమానులు చేసిన పలు విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించారు. సమావేశంలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్ వీ కర్ణన్, డైరెక్టర్ ఫుడ్ సేఫ్టీ డాక్టర్ శివలీల, తెలంగాణ స్టేట్ హోటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకట్‌రెడ్డి, ఇండియన్ రెస్టారెంట్స్ అసోసియేష న్ ప్రెసిడెంట్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో పొన్నం ట్యాక్స్

### 'ఫ్లైయాష్' రవాణాలో భారీ కుంభకోణం

### మంత్రి పొన్నం ఖాతాలోకి రోజూ రూ.50 లక్షలు

### బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి



**హైదరాబాద్:** రామగుండం ఎన్‌టీపీసీ విద్యు త్ కేంద్రం నుంచి ఫ్లైయాష్ (బూడిద) తరలింపులో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ భారీ కుంభకోణానికి పాల్పడ్డారని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. కరీంనగర్‌లో రేవంత్, పొన్నం ట్యాక్స్ అమలవుతున్నట్లు తమకు అనుమానాలు ఉన్నాయన్నారు. పార్టీ ఎమ్మెల్యేలు కేపీ.వివేకానంద, డాక్టర్ సంజయ్‌తో కలిసి తెలంగాణభవన్‌లో కౌశిక్‌రెడ్డి మంగళవారం మీడియాతో మాట్లాడారు. 32 టన్నుల బూడిద తరలించాల్సిన లారీలో 72 టన్నులు తరలిస్తున్నారని, వే బిల్లుల్లో ఎన్ని టన్నులు తరలిస్తున్నారనే విషయం పేర్కొనడం లేదని చెప్పారు. బూడిద అక్రమరవాణా ద్వారా మంత్రి పొన్నం రోజూ రూ.50 లక్షలు సంపాదిస్తుండగా, ఆయన అన్న కుమారుడు అనూప్ ఈ వసూ ళ్లు చేస్తున్నారన్నారు. ఓవర్‌లోడ్‌తో వెళుతున్న 13 లారీలను ఇటీవల తాను స్వయంగా పట్టుకొని అధికారులకు అప్పగించినా, రెండు లారీ లు సీజ్ చేసి చేతులు దులుపుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లారీలను తాను పట్టుకోవడంతో రూటు మార్చి హుస్నా బాద్ మీదుగా దందా కొనసాగిస్తున్నారని కౌశిక్‌రెడ్డి చెప్పారు. ఇకపై ఏ మార్గంలో ఫ్లైయాష్ తరలించినా బీఆర్‌ఎస్ కార్యకర్తలు పట్టుకుంటారని హెచ్చరించారు. ఓవర్‌లోడ్‌తో వెళుతు న్న ఫ్లైయాష్ లారీల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇటీవల ఇంజనీరింగ్ విద్యార్థి అఖిల్ మరణించాడన్నారు.

**ఎన్‌టీపీసీ వివరాలు దాచిపెడుతోంది:** ఫ్లైయాష్ అక్రమ రవాణా జరుగుతున్నా, ఎన్‌టీపీసీ అధికారులు వివరాలు దాచిపెడుతూ చోద్యం చూ స్తున్నారని కౌశిక్‌రెడ్డి అన్నారు. అధికారుల తీరుపై ఢిల్లీలో ఆ సంస్థ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తా మని చెప్పారు. ఓవర్‌లోడ్ దందాపై బీఆర్‌ఎస్ కేడ ర్ ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతుందన్నారు. తప్పు లు చేస్తున్న అధికారుల వివరాలు రెడ్‌బుక్‌లో నమో దు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత చర్యలు తప్పవని హెచ్చరించారు. హరీశ్‌రావుపై ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ అనవసర విమర్శలు చేస్తున్నారని, ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తే హరీశ్‌రావుతోపాటు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కూడా రాజీనామా చే స్తారని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు.

# రేపు కేంద్రమంత్రులుగా కిషన్‌రెడ్డి, సంజయ్ బాధ్యతలు

**మొదటి పేజీ తరువాయి**

తన చాంబర్‌లో బాధ్యతలు స్వీకరించనున్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన కేంద్రమంత్రులు సీఎంగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం తర్వాత బాధ్యతలు స్వీకరించే అవకాశముంది. కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రిగా రామ్మోహన్ నాయు డు, కేంద్ర సహాయ మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్ గురువారం లేదా శుక్రవారం, శ్రీనివాస వర్మ శుక్రవారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

# సింగరేణి కారుణ్య నియామకాల వయో పరిమితి పెంపు

### ఉత్తర్వులు జారీచేసిన సింగరేణి సీఎండీ బలరామ్

**గోదావరిఖని:** సింగరేణిలోని డిపెండెంట్ల ఆరేళ్ల నిరీక్షణకు తెరపడింది. కారుణ్య నియామకాల్లో వయో పరిమితిని 35 నుంచి 40 ఏళ్లకు పెంచుతూ మంగళవారం సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీచేసింది. దీనిద్వారా సుమారు 300 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. సింగరేణిలో ప్రస్తుతం కారుణ్య నియామకాల ప్రక్రియ కొనసాగుతోంది. అయితే, అభ్యుర్థుల గరిష్ట వయోపరిమితి ఇప్పటివరకు 35ఏళ్లే. కరోనా, విజిలెన్స్ విచారణ, మెడికల్ బోర్డులో పొరపాట్లు తదితర కారణాలతో చాలామంది వారసుల వయసు 35ఏళ్లకు మించిపోయింది. ఇలాంటివారు నిరుద్యోగులుగా కాలం వెళ్లదీస్తూ వస్తున్నారు అయితే, సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ఇటీవల ఇచ్చిన హామీ మే రకు కారుణ్య నియామకాల్లో గరిష్ట వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. కోవిడ్ సమయంలో రెండేళ్లపాటు మెడికల్ ఇన్వాలిడేషన్ ప్రక్రియ నిలిచిపోయింది. సింగరేణిలో పనిచేస్తూ మృతి చెందితే వారసుల్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చే కారుణ్య నియామక ప్రక్రియ ప్ర స్తుతం కొనసాగుతోంది. అనారోగ్యంతో ఉద్యోగానికి అనర్హుడని మెడికల్ బోర్డు నిర్ధారించినా వారసుడికి ఉద్యోగావకాశం క ల్పిస్తోంది. వయో పరిమితి పెంపుపై ఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్, ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య హర్షం వ్యక్తం చేశారు.

**సెటిల్‌మెంట్ లేనివారికే..**

కారుణ్య నియామకాల్లో కార్మిక వారసుల గరిష్ట వయో పరిమితి 40ఏళ్లకు పెంచాం. ఇది 2018 మార్చి 9వ తేదీ నుంచి అమల్లోకి వస్తుంది. ఇందుకోసం ఆయా ఏరియాల్లో దరఖాస్తు చేయాలి. అయితే, గరిష్ట వయో పరిమితితో ఉద్యోగం పొందలేని, వన్‌టైం సెటిల్‌మెంట్ జరగని వారికే కొత్త స్కీం వర్తిస్తుంది.

**– బలరామ్, సింగరేణి సీఎండీ**

# సీట్లు తగ్గడానికి బాధ్యులెవరు?

### రాష్ట్రంలో ఎన్నికల ఫలితాలపై వారంలో కాంగ్రెస్ సమీక్ష

### లోక్‌సభ నియోజకవర్గాల వారీగా సమీక్ష చేయనున్న ఏఐసీసీ



**న్యూఢిల్లీ:** ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ ఓటమి చెందిన స్థానాలపై వారం రోజుల్లోగా ఏఐసీసీ నాయకత్వం పూర్తి స్థాయి సమీక్ష నిర్వహించనుంది. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తమ ఫలితాలు సాధించినప్పటికీ లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ కేవలం 8 స్థానాలకే పరిమితం కావడంపై ఒకింత అసహనంగా ఉన్న హైకమాండ్ దీనికి బాధ్యులెవరని గుర్తించడంతో పాటు ఓటమికి కారణాలను సూక్ష్మ స్థాయిలో పరిశీలన చేయనుంది.ల దీనిపై ఇప్పటికే పూర్తి స్థాయి నివేదికలతో రావాలని రాష్ట్ర నాయకత్వానికి హైకమాండ్ కబురు పంపినట్లు తెలిసింది. నిజానికి రాష్ట్రంలో కనీసంగా 14 సీట్లు గెలవాలని ఏఐసీసీ లక్ష్యంగా నిర్ణయించినప్పటికీ ఎనిమిది స్థానాల్లోనే గెలిచింది. ప్రధాన పోటీదారుగా ఉన్న బీజేపీకి సైతం 8 స్థానాలు దక్కాయి. కేవలం ఐదు నెలల వ్యవధిలోనే ఈ స్థాయి వైఫల్యాలపై ఇటీవల కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) భేటీలో అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తప్పుపట్టారు. గెలవాల్సిన రాష్ట్రాల్లోనూ పార్టీ మెరుగైన సీట్లు సాధించలేకపోయిందని తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల ఫలితాలను ప్రస్తావించారు.

ఈ రాష్ట్రాలపై విడిగా సమీక్ష నిర్వహిస్తామని ప్రకటించారు. అందుకు అనుగుణంగానే కర్ణాటక ఫలితాలను ఖర్గే, రాహుల్‌గాంధీ సమీక్షించారు. కేబినెట్‌లో మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న పలు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ పార్టీకి తక్కువ ఓట్లు రావడానికి గల కారణాలను విశ్లేషించారు. ఇదే మాదిరి సమీక్ష తెలంగాణలోని ఓటమి చెందిన నియోజకవర్గాలకు సంబంధించి ఉంటుందని ఏఐసీసీ వర్గాలు తెలిపాయి.

# ఆదాయం పెంచే మార్గాలను చూడండి

### గనుల తవ్వకాలపై వార్షిక కేలండర్ రూపొందించండి

### అధికారుల సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్:** గనుల తవ్వకాలతో పాటు ఇసుకకు సంబంధించిన వార్షిక కేలండర్ రూపొందించి, వెంటనే టెండర్లు పిలవాలని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన సచివాలయంలో గనుల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గత రెండు ఆర్థిక సంవత్సరాలుగా గనుల శాఖలో ఆదాయాల తీరును ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం సమీక్షించారు. గనుల శాఖ ద్వారా గణనీయంగా ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించాలని సూచించారు. మేడిగడ్డ, అన్నారం సుందిళ్ల ప్రాజెక్టుల మరమ్మతుకు భూగర్భం నుంచి త్వరితగతిన ఇసుక తరలించాల్సిన అవసరం ఉందని సాగునీటి అధికారులు కోరినట్టుగా తనకు సమాచారం ఉందని చెప్పారు. ఈ ప్రాజెక్టుల పరిధిలో మరమ్మతులకు ఆటంకం కలగకుండా చూడాలన్నారు. రాష్ట్రంలో నది తీరాల్లో ఇసుక తవ్వకాలకు అవకాశం ఉన్న రీచ్‌లు, టెండర్లు, ఆదాయానికి సంబంధించిన సమగ్ర నివేదిక సిద్ధం చేసుకోవాలని, ఈ అంశంలో సాగునీటి శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో పలు గ్రానైట్ క్వారీలకు అపరాధ రుసుము విధించి వేసి మూసివేశారని, వాటిని పూర్తిస్థాయిలో సమీక్షించాలని ఆదేశించారు. పట్టా భూముల పేరిట గోదావరి నదీ తీరం వెంట ఇష్టారీతిగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని, వీటిపై నిఘా పెట్టాలని సమావేశంలో పాల్గొన్న మంత్రి సీతక్క అధికారులను కోరారు. ఇసుక రీచ్‌లను ఆయా ప్రాంతాల్లోని మహిళా సంఘాలకు కేటాయించడం, వ్యాపారం నిర్వహించేందుకు వారికి శిక్షణ, బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించడం.. తద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం వంటి అంశాలపై సమగ్ర సర్వే నిర్వహించాలని కోరారు. ఇసుక ర్యాంపు నుంచి వినియోగదారునికి చేరేవరకు మధ్యలో దళారీ వ్యవస్థ లేకుండా ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఖజానాకు ఆదాయం సమకూర్చడం, ప్రజలకు అందుబాటు ధరలో ఇసుక ఉండాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడా మాఫియా కార్యకలాపాలుగానీ, రాష్ట్ర ఖజానాకు నష్టం జరిగే పని గానీ జరగకుండా చూడాలని తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ జాయింట్ సెక్రటరీ హరిత, స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### నిబద్ధతతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలి

**హైదరాబాద్:** నిబద్ధతతో పనిచేసి ప్రజల మన్ననలను పొందాలని శిక్షణలో ఉన్న ఐఏఎస్ అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హితబోధ చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో 2023 బ్యాచ్ ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారులు డిప్యూటీ సీఎం భట్టిని కలిశారు. ఐఏఎస్ అధికారి శశాంక్ గోయెల్ ట్రైనీ ఐఏఎస్ లను భట్టికి పరిచయం చేశారు. శిక్షణలో ఉన్న అధికారులకు కేటాయించిన జిల్లాలు, గత ఎన్నికల్లో వారు నిర్వహించిన విధుల గురించి వివరించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ...ప్రజలకు చేసేందుకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రజల హృదయా ల్లో సుస్థిరస్థానం సంపాదించుకోవాలన్నారు. శిక్షణ సమయంలో క్షేత్రస్థాయిలోకి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. శిక్షణలో తెలుసుకున్న అంశాలను ప్రజాసమస్యల్ని పరిష్కరించడంలో అమలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం సెక్రటరీ కృష్ణ భాస్కర్, కోర్సు డైరెక్టర్ ఉషారాణి, నోడల్ అధికారి శ్రీనివాస్ పెద్ద బోయిన ఉన్నారు.

# ఆర్టీసీ టికెట్ ధరల్లో స్వల్ప పెరుగుదల

### రూ.3 చొప్పున పెరిగిన టోల్ యూజర్ చార్జీ

**హైదరాబాద్:** ఆర్టీసీ టికెట్ చార్జీల్లో టోల్ గేట్ రుసుములు (యూజర్ చార్జీలు) పెరిగాయి. టోల్ ప్లాజాలు ఉన్న మార్గాల్లో ప్రయాణించే ఆర్టీసీ బస్సుల టికెట్ ధరలు రూ.3 చొప్పున పెరిగాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం టోల్ రుసుములను సవరించిన విషయం తెలిసిందే. జాతీయ రహదారులపై అన్ని టోల్‌గేట్లలో ఈ రుసుములు స్వల్పంగా పెరిగాయి. ఆర్టీసీ బస్సులు కూడా టోల్‌రుసుములు చెల్లించాల్సి ఉంటున్నందున, టికెట్ ధరల్లో ఆ రుసుము కూడా జత చేస్తున్నారు. ఇప్పుడు టోల్ గేట్ చార్జీలు పెరగడంతో ఆర్టీసీ కూడా ఆ భారాన్ని ప్రయాణికులపైనే మోపింది. టికెట్ చార్జీల్లో కలిసి ఉన్న టోల్ రుసుములను రూ.3 చొప్పున పెంచింది. ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రూ.10గా ఉన్న టోల్‌రుసుమును రూ.13కు, డీలక్స్, సూపర్ లగ్జరీ, రాజధాని, గరుడ, వజ్ర బస్సుల్లో ఉన్న రూ.13ను రూ.16కు, గరుడ ప్లస్ బస్సుల్లో రూ.14 నుంచి రూ.17కు, నాన్ ఏసీ స్లీపర్, హైబ్రీడ్ స్లీపర్ బస్సుల్లో రూ.15 నుంచి రూ.18కి, ఏసీ స్లీపర్ బస్సుల్లో రూ.20 నుంచి రూ.23కు పెంచారు.

# కొల్లగొట్టిన సొమ్ము ఏం చేశారు?

### గొర్రెల కుంభకోణంలో ఇంకెవరి పాత్ర ఉంది?

### నిందితులు కల్యాణ్, రామ్‌చందర్‌లకు ఏసీబీ అధికారుల ప్రశ్నలు

### మరోమారు కస్టడీలోకిలోకి తీసుకోనున్న ఏసీబీ

**హైదరాబాద్:** గొర్రెల పంపిణీ పథకం కుంభకోణంలో ప్రాథమిక ఆధారాల మేరకు రూ.700 కోట్ల మేరకు నిధులు దారి మళ్లించినట్టు ఏసీబీ గుర్తించింది. ఇలా కొల్లగొట్టిన కోట్లాది రూపాయల సొమ్మును ఏం చేశారు..? ఈ కుంభకోణంలో ఇంకా ఎవరెవరు ఉన్నారు..? మీరే ఈ కుంభకోణానికి తెరతీశారా..? లేదా మీపై ఇంకెవరైనా ఒత్తిడి పెట్టారా...? అంటూ ఏసీబీ అధికారులు రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ సీఈఓ, తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సంస్థ మాజీ ఎండీ సబావత్ రాంచందర్, అప్పటి పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ దగ్గర ఓఎస్డీగా పనిచేసిన గుండమరాజు కల్యాణ్‌కుమార్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. కోర్టు అనుమతితో మూడు రోజుల కస్టడీలో భాగంగా అధికారులు ఇద్దరిని మంగళవారం రెండోరోజూ ప్రశ్నించారు. మొదటి రోజు ఇద్దరి నుంచి వేర్వేరుగా సేకరించిన అంశాలపైనా రెండో రోజు మార్చిమార్చి ప్రశ్నలు అడిగినట్టు తెలిసింది. ప్రైవేటు వ్యక్తులను గొర్రెల కొనుగోళ్లలోకి ఎలా తెచ్చారు.. ఇందుకు సంబంధించి ఆయా జిల్లాల అధికారులకు ఆదేశాలు ఇవ్వడం వెనుక ఎవరి ఒత్తిడైనా ఉందా..? అని ప్ర శ్నించినట్టు తెలిసింది. ఈ ఇద్దరూ కలిసే ఈ మొత్తం కుంభకోణానికి తెరతీశారా..? ఇంకా ఎవరైనా ఆదేశాలిచ్చారా.. అన్న కోణంలోనూ ప్రశ్నించినట్టు తెలిసింది. బినామీల పేర్లతో చెక్కులు జారీ చేయించిన తర్వాత కొల్లగొట్టిన సొమ్మును అనుకూలుర బ్యాంకు ఖాతాల్లోకి మళ్లించారన్న దానిపైనా అధికారులు సమాచారం సేకరించినట్టు తెలిసింది. బినామీ బ్యాంకు ఖాతాలు, పరారీలో ఉన్న నిందితుల గురించి కూడా ప్రశ్నించినట్టు తెలిసింది. అధికారులు అడిగిన చాలా ప్రశ్నలకు వేసినట్టు సమాచారం.

# భూముల ధరలపై అధ్యయనం

### మార్కెట్ విలువ పెంపునకు సన్నాహాలు

### కసరత్తు ప్రారంభించిన సబ్‌రిజిస్ట్రార్లు



**హైదరాబాద్:** భూముల మార్కెట్ విలువలను సవరించేందుకు ప్రభుత్వం వేగంగా దస్త్రాలు కదుపుతోంది. రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఎలాంటి ధరలున్నాయి, ఏ మేరకు పెంచడానికి వీలుందనే దానిపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు కసరత్తు చేపట్టాలంటూ రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి నవీన్‌మిత్తల్ మంగళవారం స్టాంపులు- రిజిస్ట్రేషన్ల శాఖను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం స్టాంపులు- రిజిస్ట్రేషన్ల శాఖ అమలు చేస్తున్న భూముల మార్కెట్ ధరలకు, వాస్తవంగా చలామణీలో ఉన్న ధరలకు మధ్య వ్యత్యాసాన్ని క్షేత్రస్థాయి అధికారులు అధ్యయనం చేయనున్నారు. తెలంగాణ భూముల సవరణ మార్గదర్శకాలు–1998లోని నిబంధనల ప్రకారం సెంట్రల్ వాల్యుయేషన్ అడ్వైజరీ కమిటీ సూచించిన మేరకు కొత్త విలువలను ఖరారు చేయనున్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ ఛైర్మన్‌గా, మండల స్థాయిలో సబ్ రిజిస్ట్రార్ నేతృత్వంలో ఈ కమిటీలు భూముల విలువలపై తమ ప్రతిపాదనలను ప్రభుత్వానికి అందజేయనున్నాయి. దీనిపై ఈ నెలాఖరులోగా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం.

**వ్యవసాయ భూములపై దృష్టి:** రాష్ట్రంలో వ్యవసాయ భూముల వాస్తవ విలువకు, ప్రభుత్వం అమలు చేసే మార్కెట్ విలువకు చాలా వ్యత్యాసం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. 2021, 2022లో మార్కెట్ విలువ పెంపు సందర్భంగా వ్యవసాయ భూముల ఎకరం కనిష్ఠ ధర రూ.75 వేలుగా నిర్ధరించారు. తక్కువ ధరలున్న చోట 50 శాతం, మధ్య స్థాయి ధరలున్నచోట 40 శాతం, ఎక్కువగా ఉన్న చోట 30 శాతం మేరకు పెంచారు. ఈసారి వ్యవసాయ భూముల మార్కెట్ విలువను పెంచేందుకు అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఖాళీ స్థలాలకు గతంలో చదరపు గజం రూ.100 ఉన్న చోట రూ.200కు పెంచారు. ధరలు చాలా తక్కువగా ఉన్న చోట 50 శాతం, మధ్య స్థాయిలో ఉన్న చోట 40 శాతం, ధరలు ఎక్కువగా ఉన్న చోట 30 శాతం మేరకు పెంచారు. హైదరాబాద్ పరిసర జిల్లాల్లో స్థలాల వాస్తవ ధరలు భారీగా ఉండి, మార్కెట్ విలువ చాలా తక్కువగా ఉన్నచోట పెంపు ఉండొచ్చన్న అంచనాలు ఉన్నాయి. అపార్టుమెంట్ల విలువను గతంలో 20 శాతం నుంచి 30 శాతం వరకు పెంచారు. ఈసారి పెంపు పెద్దగా ఉండకపోవచ్చని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# విద్యా శాఖ గుర్తింపులేని మాస్టర్ మైండ్స్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర**

**గుర్తింపు లేని పాఠశాలలకు వత్తాసు పలుకుతున్న జిల్లా విద్యాశాకాధికారులను సస్పెండ్ చేయాలి**

**ఏఐవైఎఫ్ పోరాటంతో పాఠశాలను సీజ్ చేసిన విద్యాశాకాధికారులు**

**ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి డిమాండ్**




ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- విద్యా శాఖ గుర్తింపులేని మాస్టర్ మైండ్స్ పాఠశాలను సీజ్ చేయాలని,గుర్తింపు లేని పాఠశాలలకు వత్తాసు పలుకుతున్న జిల్లా విద్యాశాకాధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వైఎఫ్) మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఉప్పల్ హనుమసాయి నగర్ లోని అనధికార మాస్టర్ మైండ్స్ పాఠశాల వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఉప్పల్ మండల విద్యాశాకాధికారి ఆదేశాల మేరకు సీఆర్ పీ స్వప్న పాఠశాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్ లు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ ఆగడాలు అధికమయ్యాయని,ఈ పాఠశాలలను కట్టడి చేయడంలో విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫలం చెందారని వారు ధ్వజమెత్తారు. జీ ఓ.నెం.1 కు వ్యతిరేకంగా నూతన పాఠశాల ఏర్పాటుకు ఆటస్థలం, మెరుగైన తరగతి గదులు,ఫైర్ సేఫ్టీ ఇతర మౌలిక సదుపాయాలతో పాటు విద్యాశాఖ నుండి పూర్తి స్థాయి అనుమతులు,గుర్తింపు పొందాలి. కానీ,ఇవేవీ పొందకుండా విచ్చలవిడిగా అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్య శాఖ నిబంధనలకు పాతర వేస్తూ ధనార్జనే ధ్యేయంగా మాస్టర్ మైండ్స్ యాజమాన్యం వ్యవహరిస్తున్నారన్నారు. అదే విధంగా పక్కపక్కనే పాఠశాలలకు ఏవిధంగా అనుమతులు ఇస్తారో అధికారులు స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా విద్యాశాకాధికారులు మామూళ్లకు అలవాటు పడ్డారని, కార్పొరేట్ పాఠాశాలలకు రెడ్ కార్పెట్ వేస్తున్నారని ధ్వజమెత్తారు. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా గుర్తింపు లేని విద్యాసంస్థల పై ఏ ఐ వై ఎఫ్ నిరంతర పోరు నిర్వహిస్తుందని వారు అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠాశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని రూపొందించి, అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, జిల్లా ఆఫీస్ బేరర్స్ శేఖర్, కిరణ్, కళ్యాణ్, మాజీద్, మహేష్, అజీమ్ పాషా, శ్రీకాంత్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



**మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరులు, మోండా మార్కెట్ వ్యాపారుల సంఘం అధ్యక్షులు తలసాని శంకర్ యాదవ్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,నీలం రెడ్డి లు ఉన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన భగవంతుని ప్రార్థించారు.**



## బిఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

ఉప్పల్ ( వాయిస్ టుడే ప్రతినిధి):- రామంతాపూర్ డివిజన్,అర్.టి.సీ కాలనీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోహన్ బాబు (కన్ని ) ఈ మద్య కాలం లో అనారోగ్యంతో హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డికి ఈ విషయం తెలిసినవెంటనే హాస్పిటల్ కి వెళ్ళి అతనిని పరామర్శించారు.ఆరోగ్యపరిస్థి తెలుసుకుని,మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమము లో ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు,పసుల ప్రభాకర్ రెడ్డి , బోసాని పవన్,సురేష్ అన్న ,మల్లికార్జున్,వెంకట రమణ తదితరులు పాల్గోన్నారు.

## మీ ఇంటి బిడ్డనై.. మీ సేవ చేసేందుకు ముందుకు వస్తున్నా.. ఆదరించి అభిమానించండి

**కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఆపదలో మీ ఇంటి పెద్దకొడుకుగా నావంతు తోడ్పాటు అందిస్తానని,మీకు జరిగిన ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మీతో నేతోడుంటున్నా. ఉప్పల్ నియోజకవర్గంలో బిడ్డా... గీ సహాయం చేయమని.. వచ్చిన వారికి అండగా ఉండే ప్రయత్నం చేస్తున్నా...సీఎం రేవంత్ రెడ్డి సహాయ సహకారాలతో మీకు తోడుగా ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానని మాటిస్తున్నానని.. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు.




## నిరుపేద ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ డివిజన్ మాజీ అద్యక్షుడు చున్ను పాష**

కూకట్‌పల్లి, జూన్ 11(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ పరిధిలోని వడ్డెర బస్తీలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మూసాపేట డివిజన్ మాజీ అధ్యక్షుడు చున్ను పాష ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 300 మందికి ఉచితంగా షుగర్, థైరాయిడ్, వంటి సాధారణ చికిత్సలు నిర్వహించుకున్నారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసాపేట పరిసర ప్రాంతాలలో ప్రతి వారానికి ఒక్కసారి వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. ఇప్పటి వరకు 7 ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించా మని, విశేష స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహ్మద్ ముస్సి , డాక్టర్ రజిత, ప్రవీణ్, శ్రీకాంత్ , రాకేష్ , సాయి, కాంగ్రెస్ నాయకులు మల్లేష్ యాదవ్, పాండు ముదిరాజ్, ప్రవీణ్, టింకు తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లిబీ జూన్ 11(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీ లో గల శ్రీ సాయి బాబా దేవాలయం 14వ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి పాల్గొని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి ఆశీస్సులతో శ్రీ రుద్ర సహిత చండి యాగం నిర్వహించారు. అదేవిధంగా బాబా సేవలో జోషి రాఘవేంద్ర శర్మ 25 వ సిల్వర్ జూబ్లీ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ చేతుల మీదుగా జోషి రాఘవేంద్ర శర్మకు స్వర్ణ కంకణ ప్రదానోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జీ తెలుగు శ్రీకరం శుభకారం తేజస్వి శర్మ, హిమాలయ తపస్వి సిద్ద యోగి, రాఘవేంద్ర శర్మ పంతులు, రవీందర్ రావు, రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, రాగం అభిషేక్ యాదవ్, తిరుమలేష్, గోపాల్ యాదవ్, రాజు, మహేష్, రంజిత్, రవి కిరణ్, ఎంగయ్య గౌడ్, నగేష్, నారాయణ, మల్లికార్జున, దివ్య, కుమారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## బోడుప్పల్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

**లేటు కావచ్చు కానీ కూల్చాకుండా వదిలిపెట్టం..!**

**మేడిపల్లి తహసీల్దార్ హసీనా..!**

వాయిస్ టుడే న్యూస్, జూన్ 11 మేడిపల్లి : ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు కూల్చాటం లేటు కావచ్చు కానీ కూల్చాకుండా వదిలిపెట్టమని మేడిపల్లి తహసీల్దార్ హసీనా అన్నారు,ఈ సందర్భంగా బోడుప్పల్ లో ప్రభుత్వ స్థలాలలో అక్రమంగా నిర్మాణాలను చేపడుతున్న నిర్మాణాలను తమ సిబ్బంది కూల్చివేశారని, ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటివరైనా ఉపేక్షించేది లేదని, చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని ప్రజలు మధ్యవర్థులను నమ్మి మొసపోవద్దని ప్రభుత్వ స్థలం లో నిర్మాణలు నేరమని తమ సిబ్బంది ప్రతిదీ గమనిస్తూ ఉంటారని లేట్ కావొచ్చు కానీ కూల్చాకుండా వదిలిపెట్టేది లేదని తహసిల్దార్ హసీనా పేర్కొన్నారు.



## తుంగతుర్తి బిక్షమాచారి దశదిన కర్మకు హాజరై నివాళులర్పించిన మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్, జూన్ 11 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని %వీ% కన్వెన్షన్ నందు జరిగిన కీ.శే. తుంగతుర్తి భిక్షమాచారి దశదిన కర్మ కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు కౌడే పోచయ్య,దొంతిరి హరిశంకర్ రెడ్డి,బీఆర్ఎస్ నగర అధ్యక్షులు బండారి రవీందర్, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, శంకర్ రావు,సుధాకర్, సుమిత్ పాల్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.




## శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో భారతి సిమెంట్ టెక్నికల్ సమ్మిట్ కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేయర్ జక్కా వెంకట్ రెడ్డి**

వాయిస్ టుడే న్యూస్, జూన్ 11 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సవేరా ఏజెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భారతి సిమెంట్ టెక్నికల్ సమ్మిట్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు కౌడే పోచయ్య, దొంతిరి హరిశంకర్ రెడ్డి కలిసి పాల్గొన్నారు.ఈ సందర్బంగా మేయర్ మాట్లాడుతూ, సవేరా ఏజెన్సీ ఎప్పుడు బిల్డర్లకు ప్రత్యేకంగా సరసమైన ధరలకు సిమెంట్ అందిస్తుందన్నారు. ఈ ప్రాంత బిల్డర్స్ సవేరా ఏజెన్సీ అభివృద్ధికి సహకరించి దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద డీలర్ గా ప్రత్యేక గుర్తింపు లభించిందని, ఎలాంటి టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఉత్పన్నమైనా కంపెనీ టీం త్వరగా చర్యలు తీసుకుంటారని అన్నారు. ఇలాంటి పరస్పర సహాయ సహకారాలు ఉంటే సంస్థతో పాటు వినియోగదారులకు లబ్ది చేకూరుతుందన్నారు. సవేరా ఏజెన్సీ మానేజింగ్ డైరెక్టర్ శంకర్ రెడ్డి, మాట్లాడుతూ...వినియోగదారులకు మెరుగైన, సరసమైన సేవలు అందించడానికి నిరంతరం ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి బిల్డర్స్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతి సిమెంట్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, సహాయ వైస్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి,ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ రమేష్, వై సంజీవరెడ్డి ,ప్రధాన కార్యదర్శి ఆకుల సత్యనారాయణ మరియు బిల్డర్ సభ్యులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

కంటోన్మెంట్, జూన్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి)బీ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్యమంత్రి నివాసంలో రేవంత్ రెడ్డి నీ కలిసి కంటోన్మెంట్ నియోజకవర్గం లోని పలు సమస్యలు ను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పరిష్కరించాలని కోరారు ఎమ్మెల్యే శ్రీ గణేష్ వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు



## బండి సంజయ్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన మధుసూదన్ రెడ్డి సాయినాథ్ రెడ్డి

కూకట్‌పల్లి : జూన్ 11(వాయిస్ టుడే) కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హెూం సహాయ మంత్రివర్యులు గా ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన బండి సంజయ్ ను ఢిల్లీ లో తన నివాసంలో మరియాదాపూర్వకంగా కలిసిన వంచ మధుసూదన్ రెడ్డి,పట్లోళ్ళ సాయినాథ్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.

## ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన గొట్టిముక్కల



కూకట్ పల్లి, జూన్ 11(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారులు (సీఎం వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కలిశారు. ఈ మేరకు పలు అంశాలపై చర్చించారు.

## డిప్యూటీ సీఎంతో డివిజన్ సమస్యలపై కార్పొరేటర్ చర్చలు



శేరిలింగంపల్లి, జూన్ 11(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొండాపూర్ డివిజన్ లోని పలు సమస్యలు, అంశాల గూర్చి వారి దృష్టికి తీసుకెళ్లి, వివిధ అంశాలను చర్చించారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన రాపర్తి ప్రసాద్



కరీంనగర్ జూన్ 11(వాయిస్ టుడే )బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు , కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా నియమితులైన నేపథ్యంలో మంగళవారం రోజున బిజెపి జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్ ఢిల్లీలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాపర్తి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ రాజకీయ ప్రస్థానం బిజెపి కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమన్నారు. పార్టీ సిద్ధాంతాన్ని కట్టుబడి సామాన్య కార్యకర్త నుండి కేంద్రమంత్రి స్థాయి వరకు బండి సంజయ్ కుమార్ రాణించగలిగారన్నారు .




## కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ కుమార్ నియామకం పట్ల ఆర్యవైశ్యుల సంబరాలు





కరీంనగర్ జూన్ 11(వాయిస్ టుడే )బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా నియమితులైన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని కరీంనగర్ ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వంగల పవన్ ఆధ్వర్యంలో టవర్ సర్కిల్లో, ప్రకాశం గంజ్ వద్ద సంబరాలు నిర్వహించింది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులు టపాసులు పేల్చి , మిఠాయిలు పంపిణీ చేశారు. సామాన్య కార్యకర్తనుండి కేంద్ర మంత్రి స్థాయికి సంజయ్ కుమార్ రాణించడం సంతోషకరమన్నారు. ఆర్యవైశ్య సంఘం పక్షాన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలోఆర్యవైశ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్న కృష్ణ , రాష్ట్ర నాయకులు వంగల పవన్ , పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి సుద్దాల వెంకటేశ్ , అదనపు ప్రధాన కార్యదర్శి కొంజర్ల శ్రీకాంత్ , ఉపాధ్యక్షులు అల్లంకి సంతోష్ రాజు , సురేష్ , కైలాస నవీన్ లతోపాటు బిజెపి సీనియర్ నాయకులు హరికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం

### జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ అభిలాష్ అభినవ్



కూకట్ పల్లి, జూన్ 11(వాయిస్ టుడే): కూకట్ పల్లి సర్కిల్ హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు, ప్రగతి నగర్ చెరువులోని బేబీ గుంతలోని కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అభిలాష్ అభినవ్ ఆదేశాలతో కూకట్ పల్లి జోన్ సీనియర్ ఎంటామాలజిస్ట్ సంధ్య సూచనలతో మంగళవారం అంబీర్ చెరువు సొసైటీ సభ్యుడు నగేష్ జీహెచ్ఎంసి ఎంటమాలాజీ సూపర్వైజర్ డి. నరసింహులు మరియు సిబ్బంది కే. మురళి. జె. గిరి, ఎస్. రమేష్ అంబీర్ చెరువులోని ప్రగతి నగర్ చెరువులో దోమల నివారణ చర్యలో భాగంగా దోమ పిల్లలను అనగా లార్వా లన అంతం (కంట్రోల్) చేయడానికి బాల్స్ వేయడం జరిగిందని, వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ఎక్కడైతే ఎక్కువ రోజులు నీరు నిలువ ఉంటుందో అక్కడ నార్వా గుడ్లు పెట్టి దోమల ఉత్పత్తికి కారణం అవుతుందని, కాబట్టి ఎక్కడైతే వర్షపు నీరు ఎక్కువ రోజులు నిలువ ఉంటుందో అట్టి గుంతలను, మురికి చెరువులను, తనిఖీ చేసి అట్టి గుంతలలో మురికి చెరువులలో ఆయిల్ బాల్స్ కానీ, పనికిరాని ఇంజన్ ఆయిల్ కానీ, కిరోసిన్ కానీ, గోనె సంచులలో రంపపు చెక్క పొట్టు పోసి గుండ్రగా రబ్బర్ బాల్ తయారు చేసి వాటిని ఒక తాడు సాయంతో ఎక్కడైతే పెద్ద పెద్ద గుంతలు ఎక్కువ రోజులు నీరు నిలువ ఉంటాయో అక్కడ తాడు సాయంతో వాటర్లోకి ఆయిల్ బాల్స్ విడిపోవాలని, అట్టి నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ ఫామ్ లో దోమ పిల్లలు (లార్వా లు) చనిపోవడం జరుగుతుందని తెలిపారు. దీనిద్వారా దోమల నియంత్రణ జరుగుతున్నదని తెలిపారు. వర్షాలు కురుస్తున్నాయి కాబట్టి ప్రతి ఒక్కరూ మన ఇంటి ఆవరణలో కానీ ఇంటి బయట గానీ ఎక్కువ రోజులు నీరు నిలువ లేకుండా చూసుకోవలెను ప్రతి ఇంట్లో ప్లాస్టిక్ డ్రమ్ములు, లేదా సిమెంటు గోళాలు, నల్ల గుంతలు, పూల కుండీలు, టైర్లు, సంపులు, సింటెక్స్ పనికిరాని ప్లాస్టిక్ వస్తువులు, వారానికి ఒకసారి తనిఖీ చేసి ఎక్కువ రోజులు నిలువ ఉన్న నీటిని తీసియాలని, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలి. ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమ కాటు ద్వారా వచ్చే వ్యాధులు అనగా డెంగ్యూ ఫీవర్, మలేరియా, చికెన్ గునియా, పలేరియా, మెదడు వాపు, బోధకాలు జింక వైరస్, మొదలగు వ్యాధులు వ్యాప్తి చెందుతాయని. జీహెచ్ఎంసి దోమల నివారణ సిబ్బంది ప్రతిరోజు ప్రతి ఇంటిని తనిఖీ చేసే ఎంటమాలాజీ సిబ్బందికి ప్రతి ఒక్కరు సహకరించవలసిందిగా ఏంటమలాజీ సిబ్బంది కోరుతున్నారు.



## చిన్న పిల్లలకి అందుబాటులో కార్పోరేట్ వైద్యం

### డాక్టర్ ప్రవీణ్ పిల్లల వైద్య నిపుణుడు



జమ్మికుంట జూన్ 11(వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణం లో ఉన్న శ్రీ కృష్ణ పిల్లల హాస్పటల్ లో పేద ,మధ్య తరగతి కుటుంబం వారికీ అందుబాటు లో కార్పోరేట్ వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నాము అని డాక్టర్ ప్రవీణ్ పిల్లల వైద్య నిపుణుడు పేర్కొన్నాడు. పేద కుటుంబం వారు పిల్లల వైద్య కోసం హన్మకొండ ,వరంగల్ వంటి నగరం కు పోకుండా ఇక్కడే అందుబాటు లో కార్పోరేట్ వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నాను అని డాక్టర్ ప్రవీణ్ పేర్కొన్నాడు. పేద ,మధ్య తరగతి కుటుంబం వారి సాధక బాధకాలు తెలిసిన వాడిగా. చిన్న పిల్లలకి తక్కువ ఖర్చుతో కూడుకున్న వైద్యం అందించేందుకు ప్రయత్నం చేస్తున్నా ము , పేద,మధ్య తరగతి ప్రజలు ఈ సదుపాయం ఉపయోగించుకోవాలని తెలిపారు.

## డేకేర్ సెంటర్‌లో వృద్ధులకు చికెన్ బోజనం

### జన్మదిన సందర్భంగా వృద్ధులతో కలిసి సహపంక్తి భోజనం



వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి సిరిసిల్ల జిల్లా జూన్ 11:రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి కుమారుడు శ్రావణ్ కుమార్, ఆశ్వినీ ల ఏకైక కుమారుడు సుహాన్స్ జన్మదినం సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని డే కేర్ సెంటర్ లో వృద్ధులకు మంగళవారం చికెన్ తో భోజనం ఏర్పాటు చేశారు. జన్మదినం సందర్భంగా సుహాన్స్ చేతుల మీదుగా వృద్ధులకు బిస్కెట్ ప్యాకెట్స్ , గులాం జామ్ స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులు సుహాన్స్ ను వారి కుటుంబాన్ని ఆ భగవంతుడు చల్లగా చూడాలని దీవించారు. ఈ కార్యక్రమంలో డీకేర్ సెంటర్ లో ఎంటి ఎస్ శ్రీ ధర్ , ఏఎన్ఎం సుమేరియా , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు , డే కేర్ సెంటర్ సిబ్బంది రమ్య, రాజయ్య లు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి ఒక బ్లాక్ మెయిల్ స్టార్

- సవాల్‌కు నేను సిద్ధం... చర్చకు కౌశిక్ రెడ్డి సిద్ధమా?
- ఫ్లైఆష్ ప్రాజెక్టు వ్యయమే 40 కోట్లు,100 కోట్లు ఎక్కడ నుంచి వచ్చిందో రుజువు చేయాలి
- బూడిదతో రాజకీయం చేసే కౌశిక్ రెడ్డిని చూసి జనాలు నవ్వుకుంటున్నారు
- ముఖ్యమంత్రి,మంత్రి పై నిరాదారణ అరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం, ఖభర్దర్ కౌశిక్ రెడ్డి.
- రెడ్ బుక్ ఓపెన్ చేస్తే మొత్తం మీ పేర్లే ఉంటాయి.
- సెంటిమెంటు డైలాగులు కొట్టి ఎమ్మెల్యేగా గెలిచిన నువ్వు ఐరన్ లెగ్‌గా గుర్తింపు తెచ్చుకున్నవ్



హుజురాబాద్ జూన్ 11(వాయిస్ టుడే): గత రెండు రోజులుగా హుజురాబాద్ లో ఫ్లై అష్ పై ఆరోపణలు చేస్తున్న కౌశిక్ రెడ్డిని చూసి సొంత పార్టీ నేతలు,హుజురాబాద్ ప్రజలు నవ్వుకుంటున్నారని,ఎమ్మెల్యే పదవే తన ప్రవర్తన పట్ల సిగ్గు పడుతుందనీ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.

హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి తీరు చూసి హుజురాబాద్ ప్రజలు సిగ్గుతోతలదించుకుంటున్నారని. ఫ్లైయాష్ పై ఆరోపణలు చేస్తున్న కౌశిక్ రెడ్డికి ఆ ప్రాజెక్టు వ్యయం 40 కోట్లు అయితే దాన్ని 100 కోట్లుగా చిత్రీకరుస్తున్నాడని కనీస అవగాహన లేని వ్యక్తి కౌశిక్ రెడ్డి అని ధ్వజమెత్తారు. కేంద్ర సంస్థ అయిన ఎన్టీపీసీ ద్వారా ఫ్లై ఆష్ వస్తుందనే విషయం కూడా తెలియని ఎంఎల్ఏ అని,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు దానికి అనుమతి ఇచ్చిన తర్వాతనే వేస్టే మెటీరియల్ సరఫరా చేస్తారని రాష్ట్ర ప్రభుత్వానికి దానికి సంబంధం లేదని అది తెలుసుకోవాలని అన్నారు. కౌశిక్ రెడ్డికి మొన్నటి ఎంపీ ఎలక్షన్ లో మూడో స్థానానికి పడిపోగానే మతి స్థిమితం కోల్పోయాడని అందుకే ఇలాంటి చిల్లర అరోపణలు చేస్తున్నాడని అన్నారు. స్వయంగా లారీల సంస్థ ఓనర్ లు వీడియోలు పెట్టీ మా పొట్ట కొట్టకండి,రోజువారీ మాకు వచ్చే కనీస ఆదాయాన్ని దెబ్బ తీయకండి అని భాదతో చెప్తున్నా అంతేకాకుండా ఫ్లైయాష్ కి వే బిల్ ఉండదనే,కనీస అవగాహన పరిజ్ఞానం లేని మాటలు మాట్లాడుతున్నాడని అన్నారు. కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ఎంఎల్ఏ నా ఆర్టీఐ ఉద్యోగి ఆ?. గ్రానైట్,ఇసుక బండ్లు చెక్ చేసుకునే ఉద్యోగం చేసుకుంటే మంచిదని. గత ప్రభుత్వం ఉన్నప్పుడు డబ్బులు తీసుకొని అదే అలవాటులో అందరినీ బెదిరించి డబ్బులు వసూలు చేయాలని చూస్తున్నాడనీ దాంట్లో భాగంగానే ఇలా చేస్తున్నాడని అన్నారు. ఆరోపణలు చేసే కౌశిక్ రెడ్డికి మొత్తంలారీ వెయిట్ 70 టన్నులు ఉంటుంది. అలాంటిది 100 టన్నులు అని అవగాహన లేని మాటలు మాట్లాడుతున్నాడనీ, ఫ్లై ఆష్ స్కాం అనే ఎమ్మెల్యే కి దానికి సంభందించిన ఆధారాలు ఎక్కడ ఉన్నాయో వాటి ఆధారాలు చూపెట్టలని కోరారు. రోజుకు ఎన్ని లక్షలు వస్తున్నాయో అనే ఆధారాలు ఉన్నాయా,ఎన్ఫోర్స్మెంట్ టీం నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. మీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు,హుజురాబాద్ ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఓవర్ లోడ్ వాటి మీద ఒక్క కేసు కూడా కాలేదు. అంటే మీరు అప్పుడు అధికారులను బెదిరించి డబ్బులు తీసుకున్నారని అర్థం అవుతుందని అన్నారు. మా ప్రభుత్వం వచ్చిన 5 నెలల్లోనే 54 కేసులు నమోదయ్యాయనీ,ఇది ఓపెన్ సవాల్ అని అన్నారు. ఎమ్మెల్యే ఆరోపించిన లారీల మీద ఇదివరకే కేసులు అయ్యాయని తెలుసుకోవాలనీ హెచ్చరించారు. ముఖ్యమంత్రి,మంత్రుల మీద అనవసరపు అరోపణలు చేస్తే ఊరుకునేది లేదని,చర్చకు సిద్ధమా అని అడిగే కౌశిక్ రెడ్డికి నీ స్థాయికి నేను సిద్ధమని మంత్రి ఏందుకనీ నువ్వు సిద్ధమా అని ప్రశ్నించారు. నిరాధారమైన వాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదనీ హుజురాబాద్ లో తిరగనివ్వమని హెచ్చరించారు. రోడ్ మీద వెళ్లే లారీలను చూపి స్కాం అంటే అవుతదా అని అన్నారు. 285 కిలోమీటర్ల మేర రవాణా చేసే ఫ్లై ఆష్ కి ఎన్టీపీసీ నుండి బయటికి వచ్చిన వాటికి రిసిప్ట్ ఇస్తారనీ ఇది తెలుసుకోవాలని సూచించారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఇసుక అరాచకాలు చేసినట్టు మేము చేయమని, సెంటిమెంట్ డైలాగులు కొట్టి ఎమ్మెల్యేగా గెలిచిన నీవు ఐరన్ లెగ్ అని అన్నారు. లారీ అసోసిషన్ దగ్గర డబ్బులు అడిగిన మాట నిజం కాదా?సోషల్ మీడియాలో అనవసరపు రాద్ధం చేస్తున్నారో వారి పట్ల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. గతంలో అధికారులను బేదిరించి అధికారుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేసావు,ఇసుక,హాస్పిటల్ దగ్గర డబ్బులు తీసుకున్నావ్. సొంత పార్టీ నేతలను కూడా బ్లాక్మెయిల్ చేసావ్. మా పార్టీ నేతలు నీకు బ్లాక్ మెయిల్ స్టార్ గా నామకరణం చేశారు. ఇకనైనా పద్ధతి మార్చుకోవని లేకపోతే హుజురాబాద్ లో తీవ్ర పరిణామాలు ఏర్పడుతాయని అన్నారు.

మీడియా సమావేశంలో సొల్లు బాబు, కొల్లిపాక శంకర్, సందమల్ల బాబు, వేములపుష్పలత,లావణ్య, కాజీపేట శ్రీనివాస్,తిరుపతి, కొల్లూరి కిరణ్, సదయ్య, పొన్నగంటి మల్లయ్య, రమేష్,సాయిని రవి, రాజేశ్వరరావు,రాధ,సుశీల, మహేశ్వరి, లక్ష్మి, కరిమ, తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్తీ ఆహార పదార్థాలను వినియోగిస్తున్న హోటల్లు బేకరీలు, రెస్టారెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి.నరేష్ పటేల్




కరీంనగర్ టౌన్, జూన్ 11 ( వాయిస్ టుడే): ఆహార పదార్థాలను కల్తీ చేస్తూ కాలం చెల్లిన ఆహార పదార్థాలను ఉపయోగిస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న, అనుమతి లేని హోటల్స్ బేకరీలు రెస్టారెంట్లపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫోల్ దేశాయ్ కి పలు సమస్యలతో కూడిన వినతి పత్రం ఇచ్చారు.అనంతరం జిల్లా అధ్యక్షులు నరేష్ పటేల్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లావ్యాప్తంగా పేరుకు పెద్ద హోటల్స్ కనీస నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని పలు రెస్టారెంట్స్ బేకరీలో, హోటల్లో కల్తీ నూనెలు వాడుతున్నారని కాలం చెల్లిన మసాలాలు సాసులు , పురుగులు పట్టిన మాంసాహారం, కుళ్ళిన కోడిగుడ్లు, బూజు పట్టిన డ్రై ఫ్రూట్స్ ,బిరియాని కర్రీలో వినియోగిస్తున్నారని వారు అన్నారు. బ్యాక్టీరియాతో ఇన్ఫెక్షన్స్ తో డయేరియా విరోచనాలు కడుపునొప్పి మరియు క్యాన్సర్ వచ్చే ప్రమాదాలు ఉందని ఈ మధ్యకాలంలో జిల్లా వ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీ అధికారులు చేపట్టిన తనిఖీల్లో హోటల్ రెస్టారెంట్లు కాలం చెల్లిన నాసిరకం కల్తీ ఆహార పదార్థాలు బయటడ్డ కూడా మళ్లీ అదే విధంగా విచ్చలవిడిగా కల్తీ ఆహార పదార్థాలు వాడుతున్నారని వారు అన్నారు బిర్యానీ తిని రక్తపువాంతులు చేసుకున్నా ఘటనలు జిల్లాలో వెలుగులోకి వచ్చాయని వారు అన్నారు. బేకరీలో ఇష్టానుసారంగా నాణ్యత లేకుండా కల్తీ కేకులను, తినుబండారాలను తయారు చేస్తున్నారని, స్వీట్ హౌస్లలో వాడిన నూనె మళ్లీ మళ్లీ వాడి పదార్థాలను తయారు చేస్తున్నారని వారు అన్నారు. అనుమతి లేని హోటల్లో రెస్టారెంట్లు వందుల సంఖ్యలో ఉన్నాయని వారు అన్నారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న హోటల్స్ రెస్టారెంట్లపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కల్తీ ఆహార పదార్థాలను తయారు చేస్తున్న వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని ఫుడ్ సేఫ్టీ అధికారులు నిరంతరం హోటల్స్ ,రెస్టారెంట్లపై, బేకరీలపై జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. అనుమతి లేని హోటల్స్ పై చర్యలు తీసుకోకుంటే డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అనుమతి లేని హోటల్స్ రెస్టారెంట్స్ బేకరీల ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రఘుపతి, నాయకులు అరవింద్, సురేష్, శ్రావణ్,నవీన్, సింహాద్రి, భూమేష్ పాల్గొన్నారు

## యాదాద్రి భువనగిరి జిల్లాలో అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలి

### ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఎమ్మెల్యేలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరు కలిసి యాదాద్రి భువనగిరి జిల్లాలో కోఆర్డినేట్ చేసుకుంటూ అభివృద్ధిలో ముందు ఉండాలని ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అధ్యక్షత నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఆయన హాజరై, మాట్లాడారు. రేపటి నుంచి పాఠశాలలో ప్రారంభం అవుతున్నాయని విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ బడీలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకోవాలని, ఆర్టీసీ అధికారులు విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా బస్సులు నడపడాలని సూచించారు. వర్షాకాలంప్రారంభమవుతున్నందున గ్రామాలలో శానిటేషన్ పనులను అధికారులు చేపట్టాలని సూచించారు. అందరూ అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఒకరి సహకారం మరొకరు తీసుకొని జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో ఎన్ శోభారాణి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల స్వామేలు, కాంగ్రెస్ జడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ నగేష్,జెడ్పిటిసిలు, ఎంపీపీలు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చిన్న ముల్కనూర్‌లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



చిగురుమామిడి (వాయిస్ టుడే): మండలంలోని చిన్న మూల్కనూరులో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను మంగళవారం కరీంనగర్ టు హుస్నాబాద్ ప్రధాన రహదారిపై దహనం చేశారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి వేణు మాట్లాడుతూ రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎదుగుదలను చూసి ఓర్వలేక హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి టార్గెట్ చేస్తూ పలు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి పొన్నంపై అనుచిత వాక్యాలు చేస్తే సహించబోమని, కౌశిక్ రెడ్డి ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. బ్లాక్ మెయిల్ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందిన కౌశిక్ రెడ్డి. ఉద్యమకారుడు, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజల మనిషి మంత్రి పొన్నం ప్రభాకర్ పై నోరు పారేసుకుంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గజ్జెల రాములు, ముస్కు ప్రభాకర్ రెడ్డి, మర్రి కొమురయ్య, ఇరుకులానందం, పైడిపల్లి సతీష్ గౌడ్, బరిగేల మధుకర్, జంగం శేఖర్, నవీన్, వెల్డింగ్ రమేష్, వంగపల్లి సాయిలు, రంగపల్లి శ్రీధర్, శివరాజ్, తలారి శ్రీనివాస్, చిలువేరు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.




## టీపీటీఎఫ్ గజ్వేల్ విద్యా సదస్సును విజయవంతం చేద్దాం

వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి సిరిసిల్ల జిల్లా జూన్ 11:జూన్ 16 ఆదివారం ఉదయం 10 గంటల నుండి గజ్వేల్ లో మహతి ఆడిటోరియం లో జరిగే టీపీటీఎఫ్ విద్యా సదస్సును విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దోర్నాల భూపాల్ రెడ్డి, దుమాల రమానాథ రెడ్డి లు పిలుపునిచ్చారు.ఈ సందర్భముగా జిల్లా నాయకులతో కలిసి విద్యా సదస్సు పోస్టర్ ను స్థానిక శివనగర్ ఉన్నత పాఠశాల లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీపీటీఎఫ్ అధికార మాస పత్రిక ప్రధాన సంపాదకులు ప్రకాష్ రావు పదవీ విరమణ సందర్భంగా గజ్వేల్ లో విద్యా సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఇందులో మొదటి అంశంగా సంక్షోభంలో సామాజిక విలువలు అంశం పై "వక్త"గా ప్రొఫెసర్ సి. ఖాసీం, ఓయూ హైద్రాబాద్, 2వ అంశం విద్యారంగ సంక్షోభం - కర్తవ్యాలు అనే అంశం పై "వక్త"టీపీటీఎఫ్ పూర్వ అధ్యక్షులు ఏ నర్సింహారెడ్డి లు ఉపన్యసిస్తారని అన్నారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు వై. అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి పి. నాగిరెడ్డి హాజరవుతున్నారని అన్నారు. ఇట్టి విద్యా సదస్సుకు జిల్లాలోని ఉపాధ్యాయులు పెద్ద మొత్తంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యమ నాయకులు ఏ. రామచంద్రం,జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు భూపాల్ రెడ్డి, రమానాద్ రెడ్డి, జిహెచ్ఎం మోతీలాల్,జిల్లా ఉపాధ్యక్షులు పురం వాసుదేవరావు,మళ్ళారపు పురుషోత్తం,సత్తు రవీందర్,నాయకులు బుస రాజేందర్,మైలారం తిరుపతి, మహమూద్,లక్ష్మీ నారాయణ, శ్రీనివాస్ రాజు,చంద్ర శేఖర్, రాంబాబు, శ్రీనివాస్, మధుసూదన్, నరేందర్ గజ్వేల్ కౌన్సిలర్, పి .ఎల్లయ్య జిల్లా కౌన్సిలర్, మహమూద్ జిల్లా కార్యదర్శి, భాస్కర్ జాగ్దేవపూర్ కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు ఈసారి సమృద్ధిగా కురవాలని 11కోట్ల, 11లక్షల, 11వేల లిఖిత రామ నామాలతో సీతారాములను అభిషేకించిన రామకోటి రామరాజు



వాయిస్ టుడే జూన్ 12( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట్ జిల్లా గజ్వేల్ ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, ప్రతి రైతు ఆనందంగా ఉండాలని కోరుతూ రామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో అద్దాల మందిరం వద్ద మంగళవారం నాడు 11కోట్ల, 11లక్షల, 11వేల లిఖిత అమృత శ్రీరామ నామాలతో సీతారాములకు ప్రత్యేకంగా అభిషేకించి పూజించారు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసినట్లయితే పంటలు పండుతాయన్నారు. దీని ఆధారంగా వ్యవసాయం ముందుకు సాగుతుందన్నారు. దేశానికి రైతే వెన్నుముఖ. అలాంటి రైతు సుఖంగా జీవించకుంటే పరిపాలన కూడా అస్తవ్యస్థంగా మారుతుందన్నారు.

# అధిక ఫీజులు వసూలు కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### ఏబీవీపీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారికి వినతిపత్రం అందజేత



వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి సిరిసిల్ల జిల్లా జూన్ 11:రాజన్న సిరిసిల్ల జిల్లాలో అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న కార్పొరేట్ ప్రవేట్ పాఠశాలలపైన కఠిన చర్యలు తీసుకోవాలని, అనుమతులు లేకుండా నడుస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలా గుర్తింపు రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తూ జిల్లా విద్యాధికారికి వినతి పత్రం అందించిన ఏబీవీపీ నాయకులు. ఈ సందర్బంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్, జిల్లా కన్వీనర్ అక్కేం నాగరాజు మాట్లాడుతు రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలు విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే ప్రభుత్వ నిబంధనల కి విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ ల పేరుతో అక్రమంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు . అలాగే పాఠ్యపుస్తకాలను అమ్ముతూ, విద్యార్థుల తల్లిదండ్రులను అడ్మిషన్ ఫీజు పేరుతో లేకపోతే పాఠశాల సగం ఫిజు ఇప్పుడే చెలించాలి అని వేధిస్తూ విద్యార్థుల, వారి తల్లిదండ్రుల జీవితాలతో చెలగాటం ఆడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు .అలాగే 1994 సంవత్సరంలో ప్రభుత్వం తీసుక వచ్చిన జీవో నెంబర్ 1 ప్రకారం ఎలాంటి లాభాపేక్ష లేకుండా విద్యాసంస్థలు పనిచేయాలని చెప్తున్న వాటిని ఏ కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు పాటించకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ధనార్జనే ధ్యేయంగా డొనేషన్లు, స్పెషల్ ఫీజులు, బస్సు ఫీజు, యూనిఫామ్ ఫీజు, బుక్స్ ఫీజ్ అని వివిధ రకాల పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను మానసికంగానూ వేధిస్తూ అధిక ఫీజులు వసూలు చేయడం జరుగుతుందన్నారు . అదే విధంగా 2009 లో వచ్చిన జీవో నెంబర్ 91 ప్రకారం కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు టెక్నో, ఈ టెక్నో, డిజి, టాలెంట్, ఒలింపియాడ్ అనే బ్రాండ్ పేరుతో పాఠశాల వద్ద పాఠ్యపుస్తకాలను అమ్మొవద్దని ఉన్న కూడా కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు, స్పందించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు గుర్తింపును రద్దుచేసి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో కోరుతున్నామన్నారు.లేని పక్షంలో సమస్యల పరిష్కారం కోసం ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్,ఏబీవీపీ జిల్లా కన్వీనర్ అక్కేం నాగరాజు, ఎస్ ఎఫ్ డి ఏబీవీపీ వింగ్ విభాగ్ కన్వీనర్ సమానపల్లి ప్రశాంత్ ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ లోపెల్లి రాజు, ఎనగందుల శ్రీనివాస్,అన్నల్దాస్ పవన్ పాల్గొన్నారు.



## 7వ వార్డు సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్న యువనాయకుడు ఫెరోజ్

జమ్మికుంట జూన్ 11(వాయిస్ టుడే): గత పది సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం వర్షాకాలంలో 7వ వార్డు ప్రజలకు రైల్వే ట్రక్కుని అనుకున్న ఇళ్లను వర్షాకాలంలో యువ నాయకుడు 7వ వార్డుకు చెందిన ఎం,ఏ, ఫిరోజ్ టీం ప్రతి ఇంటికి వెళ్లి 7వ వార్డ్ ప్రజలకు సూచనలు ఇచ్చుకుంటూ తమ యొక్క వార్డు ప్రజలకు అప్రమతం చేసుకుంటూ ఉండడం మా యొక్క విధి అన్నారు, కాగా దుర్గ కాలనీ లో రైల్వే లైన్ పక్కన పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడం వలన విష కీటకాల బేడద ఎక్కువ అయ్యింది ఇండ్లల్లోకి పాములు తేళ్లు చేరుతున్నాయి. చిన్న పిల్లలు తిరుగుతున్నందున ప్రమాదం పొంచి ఉంది అని గమనించిన ఫెరోజ్ కమిషనర్ గారితో మాట్లాడి %జీజదీ% తెప్పించి పిచ్చి మొక్కలను తొలగించి వెంటనే ఆ సమస్యకు పరిష్కారం చూపడం జరిగింది.ఫెరోజ్ పనితనం చూసి హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీ వాసులు. ఒక లీడర్ కి ఉండాల్సిన లక్షణాలు మెండుగా ఉన్నాయని కొనియాడారు. ఎప్పటికప్పుడు ప్రజలతో మమేకమై నిస్వార్ధంగా వారి సమస్యల పట్ల పరిష్కారం చూపే ఇలాంటి నాయకుడి కోసమే ప్రజలు చూస్తున్నారు అని చెప్పారు.,,



## డిస్ట్రిక్ట్ డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో 36.436 కేజీల గంజాయిని కాల్చి బూడిద చేసిన పోలీసులు

వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి సిరిసిల్ల జిల్లా జూన్ 11:రాజన్న సిరిసిల్లలోని రగుడు వద్ద గల డంప్ యాడ్ నందు జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో నమోదు కాబడిన 41 కేసులలో స్వాదీనపరచుకున్న 36 కిలోల 436 గ్రాముల నిషేధిత గంజాయిని జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో మంగళవారం శాస్త్రీయ పద్దతిలో తగులబెట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజాన్ని పీడిస్తున్న అతి పెద్ద సమస్య గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు యువత బానిసలుగా మారి తమ అమూల్యమైన భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్నారని అన్నారు. జిల్లాలో గంజాయి రవాణాను పోలీసులు సమర్ధవంతంగా నిరోధిస్తున్నారని అన్నారు. జిల్లాలోని పోలీసుల స్వాధీనంలో ఉన్న మిగతా గంజాయిని కూడా విడతల వారీగా చట్ట ప్రకారం తగులబెట్టుట జరుగుతుందని తెలియజేసారు.గంజాయి వంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారిపై పీడీ యాక్టులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎస్పీ వెంట అదనపు చంద్రయ్య,డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్.ఐ యాదగిరి, టౌన్ సి.ఐ రఘుపతి, సిబ్బంది పాల్గొన్నారు.



## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా పరిష్కరిస్తాం

### - భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి పట్టణంలోని వార్డుల పర్యటన భాగంగా మంగళవారం10,26 వార్డులైన హౌసింగ్ బోర్డ్ లో దీర్ఘకాలిక సమస్య అయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను 4 రోజులలో ప్రారంభించాలని బోనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మున్సిపల్ అధికారులను,కాంట్రాక్టర్ను ఆదేశించారు. వార్డు కౌన్సిలర్ పోతనక్ ప్రమోద్ కుమార్ తో కలిసి తిరుగుతూ ప్రజలను కలుసుకొని సమస్యలను తెలుసుకున్నారు. వార్డు లోని ఓపెన్ షెడ్స్ మినీ ఫంక్షన్ హాల్ గా తీర్చిదిద్దాలని వార్డు కమిటీ హాల్ను సి సి ప్లాట్ ఫోమ్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు. దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. పార్కులను అభివృద్ధి పరుస్తామని సమస్యలను ఒక్కొక్కటిగా అన్ని పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. బోనగిరి నియోజకవర్గ అభివృద్ధి ఆయన లక్ష్యమని అన్నారు. ఈ పర్యటనలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఆ వార్డ్ కౌన్సిలర్ పిసిసి ప్రధాన కార్యదర్శి పోతనక్ ప్రమోద్ కుమార్,26వ వార్డ్ కౌన్సిలర్ వీరపాక నరసింహ,మున్సిపల్ మాజీ చైర్మన్ దొనకొండ వనిత రాములు, పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్,వార్డు సీనియర్ సిటిజన్స్ మాటూరి బాలేశ్వర్, యాదిరెడ్డి, పండరి గౌడ్, శేఖర్ రెడ్డి సర్వేశం, బలరాం రెడ్డి,వార్డు కాంగ్రెస్ నాయకులు ఎండి అమానతుల్లా, రత్న రాజశేఖర్,పులి మామిడి యుగంధర్,పాలడుగు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 12 జూన్ 2024



## ఏఈఓల మీద సస్పెన్షన్ ఎత్తి వేయాలి

### వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు రైతుల ధర్నా

తొర్రూర్ జూన్ 11 వాయిస్ టూడేబీ గ్రామాల లో వ్యవసాయ సీజన్ సమయం లో రైతుల కు అను సంధానం గా ఉండేటువంటి ఎఇఓ లను సస్పెండ్ చేయటం బాధాకరమని,నీతిపరులైన ఏఈఓ ల సస్పెన్షన్ వెనక్కి తీసు కోవాలని రైతులు వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భం గా రైతులు మాట్లాడుతూ.,ఏఓ సోమకుమార్,ఏడిఏ లు చేసిన జిలుగా విత్తనాల అవినీతి కూపం నుండి తప్పించు కోవాలని కింది స్థాయి ఉద్యోగులైన ముగ్గురు ఏఈఓ లు జమున,దీపిక,అరవింద్ లను సస్పెండ్ చేయడం వ్యవసాయ శాఖ పని తీరు ను భ్రష్టు పట్టించే విధం గా ఉందని మండిపడ్డారు.జీలుగు విత్తనాల దందా లో ఎటువంటి ప్రమేయం లేని ఏఈఓ ల ను సస్పెండ్ చేయడం సిగ్గుచేటు అని అన్నారు.గత నెల 18 నుండి 22 తారీఖు మధ్య లో ఏఓ కుమార్ చేయాల్సిన పని ఎంత చేసి జీలుగు విత్తనాల ను పక్క రాష్ట్రాల కు అమ్ము కొని తను ఈ అవినీతి నుండి తప్పించు కోవాలని కింది స్థాయి ఉద్యోగులైన ఏఈఓ ల ను దీంట్లో లాగడం వల్ల రైతులకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు.ఈ అవినీతి మీద విచారణ అధికారి గా వచ్చిన ఏడిఏ కూడ జరిగిన అవినీతి లో భాగమని ఏ ఒక్క రైతుల దగ్గర విచారణ చేయ కుండ,విక్రయ కేంద్ర లా యజమానులు ఇచ్చిన రిపోర్టు లో కూడా ఏఈఓ ల పాత్ర లేదని చెప్పిన కూడ,ఏఈఓ లు ఇచ్చిన సంజయసి ఎంక్వయిరీ రిపోర్ట్ ల ను కూడ తారు మారు చేసి పై అధికారుల కు పోనీయ కుండ ఏడీఏ జాగ్రత్త పడ్డారని అన్నారు.ఈ అవినీతి మీద విస్పక్షపాతమైన విచారణ జరిపించాలని అన్నారు.తక్షణమే విజిలెన్స్ అధికారులు ఈ విషయం పట్ల నిష్పక్షపాత విచారణ జరిపించాలని, లేకుంటే భవిష్యత్ కార్యాచరణ ప్రకటించాల్సి వస్తుందని రైతులు డిమాండ్ చేశారు.కార్యక్రమం లో రైతులు మాలోతు.సురేష్, బాబు, ఐలయ్య, భూపతి, రాజేందర్, సైదానాయక్, సాయిరాం,రవి,పాప,నరసింహ,దేవేందర్,రాజబాబు,బీరనాయక్,లాల్,సింగ్,కిస్తూ,పద్మ, కాళి, స్వాతి,పులమ్మ,కమల, పిచ్చమ్మ,బుజమ్మ,విమల తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూర్ ఆర్ టిసి బస్టాండ్‌లో రెచ్చిపోతున్న సెల్ ఫోన్ చోరులు

తొర్రూర్ జూన్ 11 వాయిస్ టూడే: తొర్రూర్ ఆర్ టిసి బస్టాండ్ లో వరంగల్ ప్లాట్ ఫామ్ వద్ద ఆగి ఉన్న బస్సు ఎక్కి క్రమం లో నలుగురి సెల్ ఫోన్ కొట్టేసిన కేటుగాళ్లు ,మూడు రోజుల క్రితం రెండు సెల్ ఫోన్ లు చోరీ ఆర్ టిసి బస్టాండ్ లో పని చేయని సిసి కెమెరాలు,సిసి కెమెరాలు మెయింటెనెన్స్ పట్టించు కునే ఆర్ టిసి,ఆర్ టిసి బస్టాండ్ లో దొంగలున్నారు జాగ్రత్త అని అనౌన్స్ మెంట్ చేయని ఆర్ టిసి కంట్రోలర్.

ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల నియామకంలో అవకతవకలు

## కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టిన ఉపాధి కల్పన అధికారిని వేల్పుల విజేత




(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 11) ప్రభుత్వ వైద్య కళాశాళ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇటీవల మంజూరు అయిన (73) అవుట్సోర్సింగ్ నియామకాల లో అవుకతవుకలు జరిగాయని అందిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా ఉపాధి కల్పనా అధికారిని వేల్పుల విజేత నేడు విచారణ ప్రారంభించారు. జిల్లా వైద్య కళాశాల ను సందర్శించి ఎన్ని పోస్టులు మంజూరయ్యాయి , ఎందరు నమోదు చేసుకున్నారు, ఎందరు అర్హత సాధించారు ఎంతమంది ఉద్యోగాలు పొంది అక్కడ విధులు నిర్వహిస్తున్నారు అని తదితర వివరాల గురించి లక్ష్మణ రావు, ప్రిన్సిపల్ , జిల్లా వైద్య కళాశాల, భద్రాద్రి కొత్తగూడెం ని వివరాలు అడిగి నమోదు చేసుకున్నారు . ఇట్టి విచారణను సత్వరమే పూర్తి చేసి పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్ కి అందజేస్తానని తెలియజేశారు. ఇట్టి పోస్టులు పూర్తిగా ప్రతిభ ఆధారంగానే నియామకం చేయాలని, ఎటువంటి పైకం అయినా తీసుకుని నియామకం చేశారని తెలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.




## చేబర్తి గ్రామంలో బడిబాట కార్యక్రమం

వాయిస్ టుడే జూన్ 12 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఉన్నత పాఠశాల యొక్క ఆవరణంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది .ఇట్టి కార్యక్రమానికి మర్కుక్ మండల తహసీల్దార్,చేబర్తి స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ విద్యార్థుల విద్యా అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టి అనేక సౌకర్యాలను కలిగిస్తుంది అని అన్నారు.కాబట్టి గ్రామంలో ఉన్న బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలోనె చదువుకునేందుకు తల్లిదండ్రులను కృషి చేయాలని కోరారు.ఇందుకు గ్రామస్తులు,గ్రామ పెద్దలు సహకరించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీ శంకర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కే. నర్సింహులు, గ్రామ తాజా మాజీ సర్పంచ్ అశోక్, తాజా మాజీ ఉప సర్పంచ్ స్వామి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లు సౌందర్య,అఖిల,గ్రామ సీఏలు గ్రామ పెద్దలు మహిళా సంఘాల సభ్యులు పంచాయతీ సెక్రెటరీ సిద్దేశ్వర, యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలే ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసికట్టుగా పని చేయాలి

### రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగిలేటి




(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 11) ప్రజలంటేనే ప్రభుత్వమని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరవేసే విధంగా ప్రజాప్రతినిధులతో పాటు ప్రభుత్వ అధికారులు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గం లోని ప్రజలు ఎవరు ఇబ్బంది పడకుండా చూడవలసిన బాధ్యత మన పైన ఉందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెవెన్యూ గృహ నిర్మాణ శాఖల జిల్లా స్థాయి సమీక్ష సమావేశం పత్రికా సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని ప్రజా పాలన సక్రమంగా పరిపాలించడానికి ఈ ప్రభుత్వం మీద నమ్మకంతో మమ్మల్ని ఎన్నుకోవడం జరిగిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లా అధికారులు నియోజకవర్గంలోని శాసనసభ్యులను సంప్రదించి నియోజకవర్గంలోని సమస్యలను తప్పనిసరిగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కరించాలని, ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లు, త్రాగునీరు, విద్యా, వైద్యం, గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, కల్వర్టులు మీద ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అలాగే అర్హులైన వృద్ధులకు, వికలాంగులకు, వితంతు మహిళలకు, ఒంటరి మహిళలకు, ఆసరా పింఛన్లు అందేలా చూడాలని, అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గ్రామపంచాయతీలలో మౌలిక వసతుల కల్పన, రోడ్లు, డ్రైనేజీలు, అంగన్వాడి స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలల్లో ఏమైనా రిపేర్లు ఉంటే సాధ్యమైనంత తొందరగా పనులు పూర్తయ్యే విధంగా చూడాలని అన్నారు. ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు ప్రజలకు సేవ చేయడానికి విధులు నిర్వహిస్తున్నారని, తప్పనిసరిగా ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో 39 వేల కోట్లు ఖర్చు చేసిన గ్రామాలలో మిషన్ భగీరథ మంచినీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉందని, మా ప్రభుత్వం వచ్చాక మిషన్ భగీరథ ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాలలోని ప్రతి ఇంటికి మంచి నీరు అందే విధంగా చర్యలు చేపట్టామని, గిరిజన గ్రామాలలో నిర్మాణం చేపట్టే రోడ్లు ఫారెస్ట్ వారు అడ్డంకులు సృష్టిస్తే దానికి సంబంధించిన ప్రతిపాదనలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించి అన్ని గిరిజన గ్రామాలలో రోడ్డు సౌకర్యం కల్పించాలని, భద్రాచలం కొత్తగూడెం డివిజన్లలో 30 శాతం కంటే ఎక్కువ నిర్మాణం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని అన్నారు. అమ్మ ఆదర్శపాఠశాల పనులు త్వరగా పూర్తిచేసి పిల్లలకు ఇబ్బంది కలగకుండా పండుగ వాతావరణంలో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులను సంప్రదించి పాఠశాలలను ప్రారంభోత్సవం చేయాలని, అదే రోజు పిల్లలకు బుక్స్, యూనిఫామ్ మిగతా మెటీరియల్ అందజేయాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజక వర్గంలోని గ్రామాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలను పిల్లలకు మొదటి విడతగా తెలుగు లో విద్యాబోధన ప్రారంభించామని, రాబోయే రోజుల్లో ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన ప్రవేశపెట్టి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడానికి రాష్ట్రంలో 650 కోట్లు పైచిలుకు డబ్బులు ఖర్చు పెట్టి పెద్ద ఎత్తున పాఠశాలల నిర్మాణం చేపట్టామని, 80 శాతం వరకు పాఠశాలలు పూర్తయ్యాయని, వారం రోజుల్లో అన్ని పాఠశాలలు పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశామని, తెలంగాణ రాష్ట్రంలో విద్యను బలోపేతం చేయడానికి స్కూల్స్ తో పాటు కాలేజీల నిర్మాణం కూడా చేపట్టామని అన్నారు.ఎటువంటి అవతవకలు జరగకుండా ధరణి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ ముఖ్యంగా గిరిజన గ్రామాలలోని రైతులకు ఇబ్బందులు కలగకుండా పూర్తి చేయాలని ధరణి ఆన్లైన్ ప్రక్రియలో అవకతవకలు జరిగినట్లు తన దృష్టికి వస్తే తప్పనిసరిగా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల 45 వేల పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులు ఎలక్షన్ కోడ్ రాకముందే లక్ష వరకు క్లియర్ చేశామని, ఆ తర్వాత మిగిలిన దరఖాస్తులు కొత్తగా రైతులు సమర్పించిన దరఖాస్తులు కలుపుకొని రెండు లక్షల 55 వేలు పెండింగ్ లో ఉన్న వాటిని ధరణి లోపాలు సరిదిద్ది యుద్ధ ప్రాతిపదికన వారం రోజుల్లో పరిష్కరిస్తామని, దీనికోసం ప్రత్యేకంగా ఒక కమిటీని ఏర్పాటు చేశామని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం లో కొన్ని గ్రామాలలో ముఖ్యంగా చేతకొండ, రేగళ్ల ,పాల్వంచ లలో వేల ఎకరాలు భూములకు ఆన్లైన్ ప్రక్రియలలో సమస్యలు వస్తున్నాయని తన దృష్టికి వచ్చిందని, నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ సమన్వయంతో ఒక వారం రోజుల్లో సమస్య పరిష్కరించుకోవాలని అన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున వైద్యం పరంగా మారుమూల గిరిజన గ్రామాలలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని పీహెచ్సీలలో సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని, మారుమూల గ్రామాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేకంగా అంబులెన్సను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్య సిబ్బంది స్థానికంగా ఉండేలా సంబంధిత వైద్యశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రిమోట్ ఏరియాలలో నియోజకవర్గాలలోని శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ తో పాటు ఐటీడీఏ పీవో, ఆర్డీవోలు జిల్లా అధికారులు అన్ని ఆసుపత్రులను తనిఖీ చేయాలని, అన్ని ఆసుపత్రులలో సిబ్బంది అందరూ ఉండేలా చూడాలని ఏదైనా గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మాణం అసంపూర్తిగా ఉంటే వెంటనే పూర్తి చేయాలని అన్నారు. భద్రాచలం నియోజకవర్గం లో ఎక్కువ శాతం గిరిజన గ్రామాలలో త్రి ఫేస్ కరెంటు సరిగా లేదని దానికి సంబంధించిన సర్వే చేపట్టి ప్రతిపాదనలను సమర్పించాలని అలాగే వైరా నియోజకవర్గంలో ఎక్కువ శాతం గిరిజనులు నివసించే గ్రామాలు ఎక్కువగా ఉన్నందు న ఫారెస్ట్ వారు అడ్డంకి లేకుండా చేసి వ్యవసాయ భూములకు కరెంటు, బోర్లు వేయించాలని అన్నారు. జిల్లాలోని రైతులకు నాణ్యమైన విత్తనాలతో పాటు ఆగస్టు సెప్టెంబర్ మాసం వరకు ఎరువులు సిద్ధంగా ఉంచి రైతులందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కరెంటు సమస్య లేకుండా చర్యలు చేపడుతున్నామని అన్నారు. అలాగే ఆగస్టు 15వ తేదీలోగా రైతులందరికీ రుణమాఫీకి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసుకుని రుణమాఫీ చేయడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు హామీ ఇచ్చారని ఆయన అన్నారు. అలాగే ప్రభుత్వ భూములు గానీ ప్రజలకు సంబంధించిన పట్టా భూములు గాని ఎవరైనా కబ్జా చేసినట్లు తన దృష్టికి వస్తే వెంటనే వారిపై క్రిమినల్ కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్,కొత్తగూడెం శాసనసభ్యులు కోణంనేని సాంబశివరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, జెసి వేణుగోపాల్, డిఆర్ఓ రవీంద్రనాథ్, కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, డీఎఫ్ఓ కృష్ణ గౌడ్,మున్సిపల్ చైర్ పర్సన్ లు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి అధిక సాంద్రత పద్ధతిలో యాంత్రికరణ తప్పనిసరి

వాయిస్ టుడే జూన్ 12 ( సిద్దిపేట్ జిల్లా ప్రతినిధి) మర్కుక్ మండల్ గ్రామం ఇప్పలగూడెం ప్రస్తుతం పెరుగుతున్న కూలీల సమస్య దృశ్య ప్రతి పంటను విత్తనం రైతులకు చాలా భారంగా మారింది కావున రైతులు పత్తి విత్తనాన్ని న్యూమాటిక్ ప్లాంటర్ సహాయంతో అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి విత్తుకోవాలని ఏరువాక శాస్త్రవేత్తలు విజయ్ మరియు డాక్టర్ పల్లవి రైతులకు సూచించారు. ఈ పద్ధతిలో వేసుకోవడం వల్ల తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణం విత్తుకోవచ్చని మొలక శాతం కూడా పెరుగుతుందనిమరియు విత్తేటప్పుడు ఎరువులు కూడా వేసుకోవచ్చని తెలియజేశారు.మండల వ్యవసాయ అధికారి టి. నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పద్ధతిలోని వంగడాలు పంట కాలం తక్కువగా ఉండటం వల్ల కాయలు మరియు పూత తొందరగా మరియు 20 నుండి 30 వరకు వస్తున్నాయి. మొక్కలు ఏపుగా పెరగకుండా మేపిక్వాట్ క్లోరైడ్ అనే మందును పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఎకరాకు 25-30 కేజీ ల యూరియా 15 కిలోల పోటాష్ ఎరువులను వేసుకోవాలని సూచించారు. సాధారణంగా హైబ్రిడ్ వంగడాలను రైతులు ఎకరానికి 4938 మొక్కల నుండి 7407 మొక్కల సంఖ్య ఉండటం వలన మొక్కలు బాగా పెరగడం పెరగడం, పంటకాలం పెరగడం, తద్వారా గులాబి రంగు పురుగు ఉధృతి ఎక్కువ కావడం వలన ఆశించిన మేరకు రావడం లేదు. కార్యక్రమంలో రాశి కంపెనీ ప్రతినిధులు మనోజ్ వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు వర్ధన్, రైతు నాగి రెడ్డి మరియు, రైతులు పాల్గొన్నారు.



# మర్కుక్ మండల కేంద్రంలో ఘనంగా మహంకాళి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం వేడుకలు





వాయిస్ టుడే జూన్ 12 ( సిద్దిపేట్ జిల్లా ప్రతినిధి ) : మర్కుక్ మండల కేంద్రంలో శ్రీ మహంకాళి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవాలు మర్కుక్ గ్రామ పురోహితులు మాధవ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మహంకాళి అమ్మవారి ఉత్సవాలను ఉద్దేశించి గ్రామ పురోహితులు మాధవ శర్మ మాట్లాడుతూ పూర్వకాలంలో మొర్సు వంశస్థులు పొలంలో వ్యవసాయం చేస్తుండగా భూగర్భంలో ఉన్నటువంటి అమ్మవారి విగ్రహం బయటపడింది. అనంతరం గ్రామ పెద్దలు చెప్పినటువంటి మాట మేరకు మర్కుక్ గ్రామంలో భావానంద స్వామి యొక్క శిష్యులైన బుచ్చి రామ్ రెడ్డి స్వామివారి ని అడిగి వారి సూచన మేరకు భూగర్భం నుండి లభించిన విగ్రహాన్ని అదే పొలంలో చర ప్రతిష్ట కావించమని తెలిపారు. సూచన మేరకు ఇప్పటివరకు 50 సంవత్సరాలు పూర్తయినటువంటి తరుణంలో మళ్లీ అదే విగ్రహాన్ని అందంగా తీర్చిదిద్ది నూతన దేవాలయాన్ని నిర్మించి పున ప్రతిష్ట చేశారు. ఎంతో మహిమగల విగ్రహం దొరకడం చేత మహంకాళి అమ్మవారిని ప్రతిష్ట చేయడం జరిగింది అని అన్నారు. చాలా కాలం నుండి ఎంతో వైభవంగా ఊరేగింపుతో బోనాల ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. అదే తరుణంలో చాలా కాలం తర్వాత ఆ గుడి శిదిలం కావడం అనేటువంటిది జరిగింది. వాళ్ల కుమారులు మొర్సు వంశస్థులు సంకల్పించుకొని ఇదే మహంకాళి అమ్మవారి ఆలయాన్ని మా తాత అయినటువంటి బుచ్చిరాం రెడ్డి నిర్మించారు కాబట్టి మేము కూడా వైభవపీతంగా అమ్మవారిని ప్రతిష్ట కార్యక్రమాన్ని చేసుకుందామని సత్సంకల్పం చేత అమ్మవారికి పాలాభిషేకం చండీయాగం పండితుల మధ్య వేదమంత్రాలతో అత్యంత వైభవంగా ప్రతిష్ట చేయడం జరిగింది.శ్రీ మహంకాళి అమ్మవారు ఎంతో మహిమాలతో కలదని భక్తుల ప్రగాఢ విశ్వాసం. భక్తులు కోరుకున్న కోర్కెలను తీర్చే అమ్మవారు శ్రీ మహంకాళి అమ్మవారిని ఆలయ అర్చకులు తెలిపారు.మర్కుక్ గ్రామ పరిసర ప్రాంత ప్రజలు శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలలో పెద్ద ఎత్తున పాల్గొన్న వారికీ అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాధవ శర్మ,కార్తీక పంతులు,శేషి పంతులు, శంకర్ రెడ్డి, నరసింహారెడ్డి, విభీషణ్ రెడ్డి, రాంరెడ్డి,ప్రశాంత్ రెడ్డి,కిషోర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మొర్సు వంశస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వారసుల జీవితాలకు కొత్త ఉషోదయం

**డిపెండెంట్ల గరిష్ట వయో పరిమితి 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంపు**

**సింగరేణిలో అమలైన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి హామీ**

**తక్షణమే లబ్ధి పొందనున్న దాదాపు 300 మంది నిరుద్యోగులు**

**2018 మార్చి నుండి వర్తింపు**

**సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ ఎండి ఎన్ బలరామ్**




(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 11) సింగరేణిలో కారుణ్య ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయో పరిమితి 35 సంవత్సరాలు దాటి ఉద్యోగ అవకాశాన్ని కోల్పోతున్న వారికి యాజమాన్యం తీపి కబురు అందించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి కార్మికులకు ఇటీవల ఇచ్చిన హామీ మేరకు కారుణ్య నియామకాల్లో గరిష్ట వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచుతూ సింగరేణి యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసినట్లు సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దాదాపు దశాబ్ద కాలంగా వయో పరిమితి నిబంధన వల్ల వందలాది మంది అభ్యర్థులు ఉద్యోగ అవకాశాలను అందుకోలేకపోయారని, సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఇటీవల హైదరాబాద్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో బదిలీ వర్కర్లకు అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇస్తున్న సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి సూచించారన్నారు. ఈ విషయంపై కూలంకశంగా చర్చించి సింగరేణి బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఒప్పించి సానుకూల నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. 2018 మార్చి 9వ తేదీ నుండి ఈ గరిష్ట వయోపరిమితి సడలింపు స్కీంను వర్తింపజేస్తున్నామని తెలియజేశారు. దీనివల్ల 2018 నుంచి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న దాదాపు 300 మందికి తక్షణమే ప్రయోజనం చేకూరనుందన్నారు. అలాగే రానున్న రోజుల్లోనూ మరింత మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. గరిష్ట వయో పరిమితి దాటిన వాళ్లు సింగరేణిలో ఉద్యోగం పొందడం కోసం దొంగ ధ్రువీకరణ పత్రాలతో తప్పుడు మార్గాలను ఆశ్రయించడం జరుగుతోందని.. దాని వల్ల విజిలెన్స్ కేసులను ఎదుర్కోవడంతోపాటు వారికి వచ్చే అన్ని బెనిఫిట్స్ను కోల్పోతున్నారని. వయో పరిమితి పెంపు వల్ల తప్పుడు మార్గాలను ఆశ్రయించబోరని పేర్కొన్నారు.

### పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి

సింగరేణి సంస్థలో పనిచేస్తూ ఎవరైనా కార్మికుడు లేదా ఉద్యోగి మృతి చెందినట్లయితే ఆయన స్థానంలో అతని వారసుల్లో ఒకరికి ఉద్యోగం ఇస్తుంటారు. అలాగే అనారోగ్య కారణాల రీత్యా ఉద్యోగానికి అనర్హులుగా మెడికల్ బోర్డు ప్రకటించిన కార్మికుల వారసులకు కూడా సింగరేణి సంస్థ బదిలీ వర్కర్ గా ఉద్యోగాల్లోకి తీసుకుంటుంది .

అయితే ఈ రెండు విభాగాల్లోనూ వారసుల కనిష్ట వయసు 18 సంవత్సరాలుగాను గరిష్ట వయసు 35 సంవత్సరాలుగా పేర్కొనడం జరిగింది. కరోనా సమయంలో దాదాపు రెండేళ్లపాటు మెడికల్ బోర్డు నిర్వహించని కారణంగా కొంతమంది వారసులు గరిష్ట వయోపరిమితిని దాటిపోవడం జరిగింది. ఈ నేపథ్యంలో కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు డిపెడెంట్ ఉద్యోగాలకు గరిష్ట వయోపరిమితిని 35 ఏళ్ల నుండి 40 ఏళ్లకు పెంచాలని ఎంతోకాలంగా యాజమాన్యానికి మొరపెట్టుకున్నారు. కొంతమంది కార్మికులు మెడికల్ బోర్డులో అన్ ఫిట్ అయినప్పటికీ. వారి వారసుల వయసు 35 సంవత్సరాలు దాటడంతో ఉద్యోగం పొందే అవకాశం దక్కలేదు. ఈ పరిస్థితి కొన్ని కుటుంబాలలో చోటు చేసుకోవడంతో, ఆ కుటుంబాల వారసులకు ఉద్యోగం లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కాగా ఇటీవల హైదరాబాదులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆధ్వర్యంలో 441 మంది వారసులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. సభా కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ గరిష్ట వయోపరిమితి 40 ఏళ్లకు పెంచాలని, కార్మికుల నుంచి వచ్చిన విజ్ఞప్తులను తప్పనిసరిగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సింగరేణి యాజమాన్యంతో జరిగిన సమీక్ష సమావేశాల్లో ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్. బలరామ్ ను ఆదేశించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సింగరేణి యాజమాన్యం గరిష్ట వయోపరిమితిని 40 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అయితే ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో దీనికి సంబంధించిన ఉత్తర్వులు సోమవారం సాయంత్రం విడుదల చేయడం జరిగింది.

### అర్హులకు వెంటనే ఉద్యోగాలు

**– సి అండ్ ఎండీ ఎన్. బలరామ్**

40 ఏళ్లకు సవరించబడిన ఉత్తర్వుల ప్రకారం అర్హులైన వారికి వెంటనే ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని సంస్థ ఛైర్మన్ ఎన్. బలరామ్ పేర్కొన్నారు. 2018 , మార్చి 9వ తేదీ నుండి ఈ స్కీం అమల్లోకి వస్తుందన్నారు. దీనికోసం సంబంధిత ఏరియాలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అయితే ఇప్పటికే ఉద్యోగానికి బదులు ఏక మొత్తం సొమ్ము తీసుకున్న వారికి కానీ, అర్హులైన వేరే వారసునికి ఉద్యోగం పొందినవారు కానీ ఈ కొత్త సవరణ ప్రకారం తిరిగి ఉద్యోగం పొందే అవకాశం లేదని స్పష్టం చేశారు. ఇప్పటివరకు పాత గరిష్ట వయోపరిమితి నిబంధన ప్రకారం ఉద్యోగం పొందలేని, ఎటువంటి సెటిల్మెంట్ జరగని కేసులకు మాత్రమే ఈ కొత్త స్కీం అమలవుతుందని పేర్కొన్నారు.

### కార్మికులు.. కార్మిక సంఘాల హర్షం

తాము ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న గరిష్ట వయోపరిమితి పెంపునకు రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సింగరేణి యాజమాన్యం ద్వారా ఉత్తర్వులు జారీ చేయించినందుకు సింగరేణి కార్మికులు తమ హర్షం ప్రకటిస్తున్నారు. ప్రజా పాలనలో కూడా అనేకమంది ఈ విషయంపై దరఖాస్తు పెట్టుకున్నామని, తమ విజ్ఞప్తులను మన్నించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు కూడా దీనిపై తమ హర్షం ప్రకటించారు.



## వానకాలం సాగుకు సిద్ధమవుతున్నారు రైతులు

వాయిస్ టుడే జూన్ 12( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండల వ్యాప్తంగా రైతులు వానకాలం సాగుకు సిద్ధమవుతున్నారు రోహిణి కార్తీ తర్వాత వర్షాలు కురవడంతో రైతులు విత్తనాలు వేసుకునేందుకు దుక్కులు సిద్ధం చేసుకునే పనుల్లో బిజీబిజీగా ఉన్నారు. ఇప్పటికే ఎరువులు విత్తనాలు కొనుగోలు లో బిజీ బిజీగా ఉన్నారు రైతులు కొనుగోలు చేయగా మరి కొంతమంది కొనుగోలు చేస్తున్నారు ఎక్కువగా బీటీ పత్తి విత్తనాలను కొనుగోలుకి రైతులు అసక్తి చూపుతున్నారు దీంతోపాటు ఎరువులు విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు వానకాలం సంబంధించి జిల్లాలో వ్యవసాయఅధికారులు ప్రణాళికను సిద్ధం చేసి అంచనా వేశారు రైతులు పంటను ఎంత విస్తరణలో సాగు చేస్తారో అంచనా వేసి అందుబాటులో తీసుకొచ్చారు రోహిణి లో విత్తనాలు వేస్తే పంటలకు ఎలాంటి చీడపీడలు రాకుండా పంట దిగుబడి ఎక్కువగా వస్తుందని రైతుల నమ్మకం వరి పత్తి మొక్కజొన్న జొన్న కందులు పెసర పంటలకు సంబంధించిన విత్తనాలు ఎంత మేరకు అవసరము అంచనా వేసుకుని జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ అధికారులు అందుబాటులోకి తీసుకొచ్చారు ఎరువులు మాత్రం దశాల వారుగా తెప్పించనున్నారు గజ్వేల్ కేంద్రంగా ఎరువుల రేక్ పాయింట్ ఉండగా సకాలంలో ఎరువులను జిల్లాలోని ప్రధాన పంటలకు సరఫరా చేసుకునే వీలుంటుంది వానకాలం జిల్లా వ్యాప్తంగా 5 లక్షల 50 ఎకరాల వివిధ రకాల పంటలను రైతులు సాగు చేయునట్లు వ్యవసాయ అధికారులు అంచనా వేశారు.



## నిబోరు రిపేర్ చేయించిన కాలనీ వాసులు

రాయికల్:వాయిస్ టుడే రాయికల్ మండలం పదవ వార్డులో గత నాలుగు సంవత్సరాల క్రితం సురక్షిత నీటి బోరు వెయ్యగా ప్రజల విజ్ఞప్తి మేరకు గత నాలుగు నెలల క్రితం

కొత్తగా వెసిన బోరుకు మోటార్ బిగించి ప్రారంభించగా అట్టి రోజు ఒక గంట మాత్రమే పని చేసిన బోరు ఆ తర్వాత పాడైపోయింది, కాలనీ వాసులకు వేసవి కాలం నీటి ఎద్దడి బాగా ఉందని ఈ బోరును రిపేర్ చేయించాలని అనేక సార్లు పురపాలక సంఘం అధికారులకు చెప్పిన వారు పట్టించు కోక పోవడంతో కాలనీ వాసులు మెకానిక్ తో మాట్లాడి స్థానికుల సహకారంతో పాడైపోయిన బోర్ ను రిపేర్ చేయించి నేటి సౌకర్యాన్ని పునరుద్ధరించారు. పురపాలక సంఘ అధికారులు పట్టించు కోకున్న స్పందించి బోరు రిపేర్ చేయించినందుకు స్థానిక నాయకులకు బాపురపు నర్సయ్య,మహ్మద్ ఇంత్యాజ్,లకు కాలనీ వాసన కృతజ్ఞతలు చెప్పారు ఈ కార్యక్రమంలో బత్తిని నాగరాజ్,బొద్దుల శివ,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : డీఎస్పీ రెహమాన్

**కొత్తగూడెం పట్టణంలోని మతపెద్దలతో శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేసిన వన్ టౌన్ పోలీసులు**




(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 11) మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు రాబోయే బక్రీద్ పండుగ నేపథ్యంలో కొత్తగూడెం పట్టణంలోని మత పెద్దలతో కొత్తగూడెం 1టౌన్ పోలీసులు పీస్ కమిటీ మీటింగ్ ను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా జరుపుకోవాలని సూచించారు.మత విద్యేషాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ సోదరుభావంతో పండుగలను జరుపుకోవాలని సూచించారు.మత విద్వేషాలకు సంబంధించి ఎక్కడైనా గొడవలు జరిగితే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వన్టౌన్ సిఐ కరుణాకర్,ఎస్సైలు రవి,విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి భోజన్

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి జూన్ 11 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు గుండారపు చక్రపాణి లలిత, వేణువంక సుమన్ శ్రీవిద్య, నీటి దాత కాడపాక మహేందర్ సహకారంతో గర్భిణులకు, బాలింతలకు, రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ – రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు కె.రాజేశ్వరి, జే.చంద్రకళ, సేవకులు ఈగురపు భాస్కర్, కాడపాక మహేందర్, దాగం తిరుపతి, దుగుట విలాస్, పోతురాజుల తిరుపతి, బందల ఆశీస్, షాహిన్, డాక్టర్ లు ఆసుపత్రి సిబ్బంది, దాతలు తదితరులు పాల్గొన్నారు.



## హుస్నాబాద్ బీసీ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలకు సొంత భవనం కేటాయించాలి

**అద్దె భవనంలో గదులు సరిపోక కళాశాల వర్గల్ కు తరలింపు**

**బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టి సారించాలి**

**జేరిపోతుల జనార్ధన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి,**



వాయిస్ టుడే జూన్ 12 ( సిద్దిపేట్ జిల్లా ప్రతినిధి): సిద్దిపేట్ జిల్లా హుస్నాబాద్ లోని పోతారం లో గల మహాత్మ జ్యోతిరావుపూలే బాలికల పాఠశాల/కళాశాల అద్దె భవనంలో కొనసాగుతుందని,సొంత భవనం నిర్మించేలా మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్దన్ ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ హుస్నాబాద్ కు మంజూరైనటువంటి మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాల/కళాశాల గత ఆరు సంవత్సరాలుగా అద్దె భవనంలో కొనసాగుతుందని సొంత భవనం లేక అద్దె భవనంలో ఉన్న గదులలో విద్యార్థినిలు ఉంటూ ఇబ్బందులకు గురవుతున్నారని, గత సంవత్సరం ఈ పాఠశాల కళాశాలగా మారినప్పటికీ సరిపడు తరగతి గదులు లేక విద్యార్థినిలను సిద్దిపేట జిల్లా వర్గల్ కు బిసి గురుకుల పాఠశాలకు అనుసంధానం చేశారని, ఈ సంవత్సరం కూడా వచ్చినటువంటి అడ్మిషన్లను ఇక్కడ చేర్పించుకుని తరగతులు,హాస్టల్ వసతి కోసం వర్గల్ బీసీ గురుకులకు పంపిస్తున్నారని,అద్దె భవనం మరియు గదులు సరిపోకపోవటం వల్లనే ఇలా జరిగిందని ఆయన అన్నారు..హుస్నాబాద్ ప్రాంతంలో ఉన్నటువంటి కళాశాల పూర్తిగా వర్గల్ కు వెళ్లిపోతుందని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారని,స్థానిక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన వాపోయారు.. ఇదే విషయమై స్థానిక ఎమ్మెల్యే బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గారు పరిశీలించి దీనిపై వెంటనే స్పందించాలని హుస్నాబాద్ బీసీ గురుకుల బాలికల పాఠశాలకు స్వంత భవనం నిర్మించాలని ఆయన కోరారు.

## పండుగ వాతావరణంలో పాఠశాలల ప్రారంభించాలి

**1274 ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు,పుస్తకాల పంపిణీ...**

**పాఠశాలలు ఆద్దంలా మేరవాలి: జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు.**



సూర్యాపేట ,జూన్ 11(వాయిస్ టుడే ప్రతినిధి.) పండుగ వాతావరణం ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. మంగళవారం వబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సిహెచ్ ప్రియాంకతో కలిసి కలెక్టర్ వెబ్ఎక్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాల పరిశు భ్రంగా ఉంచాలని, అన్ని పాఠశాలలు ఆద్దంలా మేరవాలి, మండల పరిధిలో ప్రజా ప్రతినిధులు ఆహ్వానించి పాఠశాలలలో ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల వద్ద స్వాగత ద్వారాలు ఏర్పాటు చేయాలి , పండుగ వాతవరణం కనిపించాలి , మున్సిపల్ పరిధిలోని పాఠశాలలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆహ్వానించి దుస్తులు పుస్తకాలు పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం స్వయం శక్తి సంఘాలతో దుస్తుల కుట్టించి పంపిణీ చేస్తుందని, సంఘాలను ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం వారికి ఈ ఎకరూప దుస్తుల తయారీని వారికి ఇచ్చిందని ఇట్టి విషయాన్ని అన్ని పాఠశాలలో పంపిణీ అనంతరం అందరికీ తెలిసే విధంగా తెలపాలన్నారు. ఎంఈఓ లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, మండల స్పెషల్ ఆఫీసర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. 13వ తారీకున మందిరాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలని ఏబీఎంలో అంగన్వాడీలు ఆశ వర్కర్లను ఏ అవగాహన కార్యక్రమంలో పాల్గొని విధంగా చేసి డెంగ్యూ మలేరియా వంటి వ్యాధుల యొక్క లార్వాదశ గురించి వారికి అవగాహన పొందేలా తెలపాలని కలెక్టర్ పేర్కొన్నారు అన్నిచోట్ల మస్కిటో ఫాగింగ్ జరపాలని మహిళా సంఘాల ద్వారా ఆయిల్ బాల్స్ తయారీ చేపట్టాలని దీనికొరకు తకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు బడిబాట కార్యక్రమాన్ని కూడా పెద్ద ఎత్తున చేపట్టాలని బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని , కోంత మంది ఎంపీడీవో లు సరిగా స్పందిచడంలేదని పిర్యాదులు వస్తున్నాయని జాగ్రత్త విధులు నిర్వహించాలని తేలిపారు. ఈ విడియే కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు, తాసిల్దార్లు, వివిధ శాఖల అధికారులు, లు పాల్గొన్నారు.




## ములుగు ఫారెస్ట్ రీసెర్చ్ కళాశాలలో జరిగిన ఉద్యానవన మూడవ స్నాతకోత్సవ కార్యక్రమం

వాయిస్ టుడే జూన్ 12( సిద్దిపేట జిల్లా ప్రతినిధి) 15 సంవత్సరాల క్రితం మన దేశం లో వనరులు చాలా పరిమితంగా ఉండేవని , ఇప్పుడు మనం ప్రపంచం లోనే 5 వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామనీ, ఇది మన విద్యావ్యవస్థ ద్వారా మాత్రమే సాధ్యమైందనీ తెలంగాణ ,ఝార?ండ్ , పుదుచ్చేరి రాష్ట్రాల గవర్నర్ సీపీ.రాధాకృష్ణన్ అన్నారు.సిద్దిపేట జిల్లా ములుగు ఫారెస్ట్ రీసెర్చ్ కళాశాలలో జరిగిన ఉద్యానవన మూడవ స్నాతకోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గవర్నర్ సిపి.రాధాకృష్ణన్, తమిళనాడు అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్. చాన్సలర్.గీతాలక్ష్మి లు పాల్గొని 285 మంది విద్యార్థిని ,విద్యార్థులకు పట్ట సర్టిఫికెట్ లు అందించారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ 15 యేండ్ల లో దేశం లో విద్య వ్యవస్థ చాలా మెరుగు పడిందనీ, ఇండియన్ ఎకానామీ మొదటి స్థానం లో రావడానికి యువత కృషి ఎంతో అవసరమని నరేంద్ర మోడీ అంటారని గుర్తు చేశారు.విద్యార్థులు చిన్న చిన్న విజయాలు సాధించి ఆనందించాలనీ ,ఇండియన్ జిడిపి పెరుగుదల లో 47 % అగ్రికల్చర్ ఐసీఐర్ లు దోహదపడుతున్నాయనీ అన్నారు.ఇప్పుడు మనమందరం నాలెడ్జ్ ఓరియెంటెడ్ ఐనం అని చిన్న చిన్న సక్సెస్ లను ఎంజాయ్ చేస్తే నే జీవితం లో పెద్ద పెద్ద విజయాలను సాధించగలమని అన్నారు.నేను అబ్రహం లింకన్ , నరేంద్ర మోడీ ఇద్దరినీ ఇన్స్పిరేషన్ గా తీసుకుంటా అని , అబ్రహం లింకన్ , నరేంద్ర మోడీ ఇద్దరు దేశ ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేసే వ్యక్తులనీ అన్నారు.చిన్న స్థాయి నుండి నరేంద్ర మోడీ ప్రపంచం లోనే విలువైన నాయకుడిగా ఎదిగారనీ,దేశ వ్యవసాయ విధానాన్ని మెరుగుపరచడానికి మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందనీ అన్నారు.